# తొలివార్త

తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com








ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 163 ఆదివారం 18 - 10 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial


# కరెంట్, నీళ్లు పొదుపుగా వాడాలి

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి
- ఎల్ నినో ప్రభావంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆందోళన
- విద్యుత్, నీటిని పొదుపుగా వినియోగించాలని ప్రజలకు విజ్ఞప్తి
- రాష్ట్రంలో 20,000 మెగావాట్లకు చేరిన విద్యుత్ డిమాండ్
- గతంలో చలిగా ఉండే అక్టోబర్‌లోనూ ఇప్పుడు ఎండల తీవ్రత
- వాతావరణ మార్పుల వల్లే ఈ పరిస్థితి నెలకొందన్న భట్టి



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 17 :** రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు ప్రతికూలంగా మారిన నేపథ్యంలో, ప్రజలు విద్యుత్తు, నీటిని అత్యంత పొదుపుగా వినియోగించుకోవాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సహజ వనరులను బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన 'బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ అవార్డ్స్' ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ సుమారు 20,000 మెగావాట్లకు చేరుకుందని, పెరుగుతున్న ఉష్ణోగ్రతల ప్రభావంతో విద్యుత్ వినియోగం భారీగా పెరిగిందని వివరించారు. గతంలో అక్టోబర్, నవంబర్ నెలల్లో చలి తీవ్రత అధికంగా ఉండేదని, - మిగతా 2 లో

## హైదరాబాద్‌లోనూ ఈడీ మెరుపుదాడులు



2 లో..

- ఆన్‌లైన్ గేమింగ్ ముఠా గుట్టురట్టు
- హైదరాబాద్ సహా ఐదు నగరాల్లో ఆన్‌లైన్ బెట్టింగ్ ముఠాలపై ఈడీ దాడులు
- అక్టోబర్ 13న 20 ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించిన అధికారులు
- దుబాయ్ కేంద్రంగా బెట్టింగ్ సిండికేట్ కార్యకలాపాలు సాగుతున్నట్లు గుర్తింపు
- షెల్ కంపెనీలు, క్రిప్టో కరెన్సీ ద్వారా నిధులను విదేశాలకు తరలిస్తున్నట్లు వెల్లడి
- కేసుతో సంబంధం ఉన్న పలు బ్యాంకు ఖాతాలను స్తంభింపజేసిన ఈడీ



## బీజేపీకి నచ్చని ఓట్లను తొలగిస్తున్నారు

- 'సర్' ప్రక్రియపై మహేశ్ కుమార్ గౌడ్
- 'సర్' ప్రక్రియలో లోపాలున్నాయన్న టీపీసీసీ చీఫ్
- ఓటర్ల జాబితా సవరణలో నిబంధనలు పాటించడం లేదని విమర్శలు
- వ్యక్తి మరణిస్తే ఓటు తొలగించాలని, వేరే ప్రాంతానికి మారితే బదిలీ చేయాలని సూచన
- ఎన్నికల సంఘం స్వతంత్రతపై ఆందోళన

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 17 :** ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్రర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో తీవ్ర - మిగతా 2 లో

## ఎల్‌నినో తెచ్చిన ముప్పు ఫిబ్రవరిలోనే వేసవి ప్రారంభం!




- ఎల్‌నినో ప్రభావంతో శీతాకాలం కూడా అధిక ఉష్ణోగ్రతలతో ఎండాకాలంగా మారనుందని క్లైమేట్ ట్రెండ్స్ నివేదిక వెల్లడించింది
- 1901 తర్వాత అత్యంత వేడినెలగా 2026 ఆగస్టు రికార్డు సృష్టించింది
- ఎల్‌నినో ప్రభావంతో ముందుగానే వేసవి ప్రారంభం

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 17 :** ఎల్‌నినో ప్రభావంతో శీతాకాలం కూడా అధిక ఉష్ణోగ్రతలతో ఎండాకాలంగా మారనుందని క్లైమేట్ ట్రెండ్స్ అధ్యయన నివేదిక వెల్లడించింది. అలాగే 1901 తర్వాత అత్యంత వేడి నెలగా 2026 ఆగస్టు రికార్డు సృష్టించింది. ఎల్‌నినో ప్రభావంతో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా ఫిబ్రవరి నెలలోనే - మిగతా 2 లో

## అభిజీత్ దీప్కేకు బెయిల్ మంజూరు

- పీస్ బాండ్‌పై సంతకం చేసిన తర్వాతే విడుదల!
- సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు కొన్ని నిబంధనలతో కూడిన బెయిల్ మంజూరు అయినట్లు ఢిల్లీ పోలీసులు శనివారం తెలిపారు
- పీస్ బాండ్‌పై సంతకం చేసిన తర్వాతే దీప్కే విడుదల అవుతారని స్పష్టం చేశారు



**తొలివార్త, ఢిల్లీ, అక్టోబర్ 17 :** కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు ఢిల్లీ కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అయితే శాంతి బాండ్ (పీస్ బాండ్)పై సంతకం చేసిన తర్వాతే దీప్కే విడుదల అవుతారని ఢిల్లీ పోలీసులు తెలిపారు. అభిజీత్ దీప్కే శుక్రవారం తిరంగా మార్చ్ కోసం కనాట్‌ప్లేస్‌కు బయలుదేరగా, పోలీసులు ఆయనను అడ్డుకొని అదుపులోకి తీసుకున్నారు. దీనిపై సీజేపీ లీగల్ అఫైర్స్ హెడ్ రత్నా - మిగతా 2 లో

## ఏపీలో మధ్యప్రదేశ్ సీఎం

2 లో..



- చంద్రబాబు, పవన్‌తో వేర్వేరుగా భేటీ
- ఏపీలో పర్యటించిన మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్
- సీఎం చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ
- మంగళగిరిలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో సమావేశం
- త్వరలో మధ్యప్రదేశ్‌లో పర్యటిస్తానని తెలిపిన పవన్ కల్యాణ్

## భారీ సాయం కోసం భారత్‌కు నేపాల్

- బాలేంద్ర షా నవంబరు 22 లేదా 23న భారత్‌కు వచ్చే అవకాశం
- పునర్నిర్మాణానికి భారీ ఆర్థిక సాయం కోరుతున్న నేపాల్
- సరిహద్దు వివాదాలు, వాణిజ్య ఒప్పందంపై చర్చలు
- మూడు కొత్త విమాన ప్రవేశ మార్గాలకు అనుమతి కోరుతున్న నేపాల్
- మూడు ప్రధాన జలవిద్యుత్ ప్రాజెక్టులపై చర్చించే అవకాశం

**తొలివార్త, ఢిల్లీ, అక్టోబర్ 17 :** నేపాల్ ప్రధాని బాలేంద్ర షా భారత్ పర్యటనకు సిద్ధమవుతున్నారు. నవంబరు 22 లేదా 23 తేదీన ఆయన న్యూఢిల్లీకి వచ్చే అవకాశముంది. ఈ పర్యటనలో భారత్ నుంచి భారీ ఆర్థిక సాయం పొందడమే ప్రధాన లక్ష్యంగా నేపాల్ ప్రభుత్వం అడుగులు - మిగతా 2 లో





## దసరా పండుగ నేపథ్యంలో హైదరాబాద్-విజయవాడ హైవేపై భారీ రద్దీ

- విజయవాడ హైవేపై కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్
- యాదాద్రి జిల్లా పంతంగి టోల్‌ప్లాజా వద్ద కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు
- చౌటుప్పల్‌లో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు కూడా ట్రాఫిక్‌కు అదనపు అడ్డంకి
- రద్దీని తగ్గించేందుకు వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాలకు మళ్లింపు

**తొలివార్త, అమరావతి, అక్టోబర్ 17 :** దసరా పండుగ పురస్కరించుకుని హైదరాబాద్ నగరవాసులు భారీ సంఖ్యలో సొంతూళ్లకు - మిగతా 2 లో

## ఆంధ్రప్రదేశ్‌ని 'సౌత్ బీహార్'గా మారుస్తున్నారు



- టీడీపీ, వైసీపీలపై షర్మిల ఫైర్
- టీడీపీ, వైసీపీలది ప్రతీకార రాజకీయమన్న షర్మిల
- స్థానిక ఎన్నికల్లో హింసపై తీవ్ర స్థాయిలో విమర్శలు
- ఎన్నికల సంఘం, పోలీసుల తీరుపై ప్రశ్నలు
- స్వేచ్ఛాయుత ఎన్నికలకు చర్యలు తీసుకోవాలని డిమాండ్

**తొలివార్త, అమరావతి, అక్టోబర్ 17 :** టీడీపీ, వైసీపీలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ రెండు పార్టీలు దాష్టీక రాజకీయాలు చేస్తూ, ప్రతీకారాలతో రతనాల సీమను రక్తసీమగా మారుస్తున్నాయని ఆరోపించారు. అన్నపూర్ణ లాంటి ఆంధ్రప్రదేశ్‌ను మరో 'సౌత్ బీహార్'గా మార్చే పరిస్థితులు - మిగతా 2 లో

# ఏపీలో నామినేషన్ల వేడి





## గాల్లోకి కాల్పులు జరిపిన పోలీసులు

- టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గీయుల మధ్య ఘర్షణలు
- ఆరు రౌండ్లు కాల్పులు జరిపినట్లు సమాచారం
- పులివెందులలో స్థానిక ఎన్నికల నామినేషన్ల వద్ద ఉద్రిక్తత
- పలు జిల్లాల్లో రెండో రోజూ టీడీపీ, వైఎస్సార్సీపీ వర్గీయుల మధ్య ఘర్షణలు
- వివిధ ప్రాంతాల్లో ఘటనల దృష్ట్యా పోలీసులు భారీగా మోహరించారు
- ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని వెల్లడి

**తొలివార్త, అమరావతి, అక్టోబర్ 17 :** స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల సందర్భంగా పలు జిల్లాల్లో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకుంటున్నాయి. నామినేషన్ కేంద్రాల వద్ద అధికార, ప్రతిపక్షాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. 2021లో దౌర్జన్యాలతో ఏకగ్రీవాలు చేసుకున్న తరహాలోనే ఇప్పుడూ వైఎస్సార్సీపీ అనుసరిస్తున్న విధానాలు ఘర్షణలకు దారితీస్తున్నాయి. పుంగనూరు, తిరుపతి, ధర్మవరం, రాయచోటిలో నామినేషన్ల తొలిరోజు జరిగిన ఘటనలు వైఎస్సార్సీపీ దౌర్జన్యకాండకు అద్దం పడుతున్నాయి. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలిరోజే వైఎస్సార్సీపీ అరాచకపర్వం మొదలైంది. 2021 ఎన్నికల తరహాలోనే అలజడులు సృష్టించి నామినేషన్లు వేసేందుకు వచ్చేవారిని భయపెట్టి అడ్డుకోవాలనే పంథానే అమలు చేయాలని ఆ పార్టీ నిర్ణయించుకున్నట్లు తొలిరోజే తేలిపోయింది. నేడు రెండో రోజూ పలు జిల్లాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. రాయచోటిలో మరోసారి ఉద్రిక్తత : అన్నమయ్య జిల్లా రాయచోటిలో నేడు మరోసారి ఉద్రిక్తత నెలకొంది. మదనపల్లి రోడ్డులోని ఓ లాడ్జిలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు, కర్ణాటక నుంచి వచ్చినవారు, బౌన్సర్లు మకాం వేసినట్లు సమాచారం - మిగతా 2 లో

### అంతా మా ఇష్టం రోడ్లు పై మాబస్సులు అడ్డంగా

# ఆపుతాం మమ్మల్ని అడిగేది ఎవడు

**దౌర్జన్యంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల యజమాన్యాలు**




**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 17 ( తొలివార్త ):** భద్రాచలంలో ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల... ఇష్ట రాజ్యం... బస్టాండ్ ఎదురుగా.. నడిరోడ్డుపై బస్సులు నిలిపివేత...ఆర్టీసీ బస్టాండ్ ఎదుట ప్రైవేట్ బస్సులు పెట్టి.. రోజుకొక రేటు చొప్పున.. తీసుకుంటూ వ్యాపారం చేస్తున్న... కనీసం పట్టించుకోని ఆర్టీసీ డిపో మేనేజర్? బస్టాండ్ ఎదురుగా ప్రతిరోజు నడిరోడ్డుపై వారి ఇష్టానుసారంగా... నిలిపివేసి ప్రైవేట్ బస్సు ట్రావెల్స్ డ్రైవర్స్ వ్యవహరిస్తున్న.. దౌర్జన్యంగా ప్రైవేటు ట్రావెల్స్ బస్సు యజమాన్యాలు. మమ్మల్ని అడిగే ది ఎవడు స్పందించని మోటార్ వెహికల్ అధికారులు? అందులో ఆంతర్యం ఏమిటో? ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల వల్ల వారు రోడ్డుపై ఇష్టానుసారంగా పెట్టి వ్యవహరించడం వలన... అటువైపుగా ప్రయాణిస్తున్న ప్రయాణికులు, చిన్న వాహనదారులు... తీవ్రమైన ట్రాఫిక్ జామ్ అయి ఇబ్బంది పడుతున్న స్పందించని ట్రాఫిక్ అధికారులు? ఇప్పటికైనా సంబంధిత మోటార్ వెహికల్ అధికారులు, ట్రాఫిక్ అధికారులు... ఆర్టీసీ డిపో అధికారులు... స్పందించి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు రోడ్లపై నిలపకుండా... వారు ఆఫీసుల ముందే నిలుపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని.... ప్రమాదాలు జరగకుండా కాపాడాలని పలువురు కోరుకుంటున్నారు.

## రక్తదానం చేసిన ఆర్మూర్ డివిజన్ రిపోర్టర్ గటడి అరుణ్



**నిజామాబాద్ జిల్లా: ఆర్మూర్, అక్టోబర్ 17 ( తొలివార్త ):** ఆర్మూర్ డివిజన్ మున్సిపల్ పట్టణ కేంద్రంలో ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడడానికి రక్తదానం చేయడం ఎంతో అభినందనీయమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ఆర్మూర్ పట్టణంలోని ప్రాణదార బ్లడ్ సెంటర్‌లో గురువారం రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రిపోర్టర్ గటడి అరుణ్ ప్రాణదార బ్లడ్ సెంటర్‌లో రక్తాన్ని దానం చేశారు. ఈ రక్తదాన కార్యక్రమంలో మర్యాద వెంకటేష్, అయ్యడి సురేష్. అలాగే ప్రాణదార బ్లడ్ సెంటర్ యజమాన్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఒకరి ప్రాణాన్ని నిలబెట్టేందుకు జర్నలిస్టు అయినా గటడి అరుణ్ ఇలా సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి రక్తదానం చేయడం పట్ల బ్లడ్ సెంటర్ హెడ్ ప్రతాప్ మొహమ్మద్ ష?యెబ్, ప్రవీణ్ కుమార్హెడ్ ప్రతాప్ మొహమ్మద్ ష?యెబ్, ప్రవీణ్ కుమార్ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేస్తూ, వారికి కృతజ్ఞతలు తెలిపారు.

### వార్త కథనాల తో ఎట్టకేలకు

## స్పందించిన ఆర్ అండ్ బీ శాఖ అధికారులు

**జాతీయ ప్రధాన రహదారిపై గుంతల పూడ్చివేత..**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 17 ( తొలివార్త ):** అశ్వాపురం మండలంలోని మణుగూరు -- కొత్తగూడెం ప్రధాన రహదారిపై పలు చోట్ల ఏర్పడిన గుంతల సమస్యపై ఎట్టకేలకు ఆర్ అండ్ బీ శాఖ అధికారులు స్పందించారు. రహదారిపై గుంతల కారణంగా వాహనదారులు,ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి వాటిని పూడ్చివేసే పనులు చేపట్టారు. గుంతలతో ప్రమాదాలు పొంచి ఉన్నాయని, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు,ఎదుర్కొంటున్నారని గతంలో వచ్చిన వార్త, కథనాలు, ఫిర్యాదులు, ఆందోళనల నేపథ్యంలో అధికారులు మరమ్మతు పనులు చేపట్టారు. జాతీయ ప్రధాన రహదారిపై గుంతలు పూడ్చివేయడంతో వాహనదారులు కొంత ఊరట చెందారు. అయితే రహదారిపై మళ్లీ గుంతలు ఏర్పడకుండా నాణ్యమైన మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట్ల పూర్తిస్థాయి రోడ్డు పునరుద్ధరణ పనులు చేపట్టాలని, వాహనదారులు గాని స్థానికులు కోరుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అధికారులు రహదారుల నిర్వహణపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

### తాళ్ళగొమ్మురు క్రీడాకారిణి యశస్విని ఘనంగా సన్మానించిన

**మాజీ జెడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత**



**భద్రాద్రి జిల్లా బూర్గంపాడు అక్టోబర్ 17 ( తొలివార్త ):** బూర్గంపాడు మండలం తాళ్ళగొమ్మురు గ్రామానికి చెందిన చల్లకోటి.సాయిబాబు- స్రవంతి దంపతుల కుమార్తె క్రీడాకారిణి చల్లకోటి యశస్వి అండర్-17 క్రికెట్ జట్టుకు ఎంపికై గ్రామానికి ప్రతిష్ట తీసుకొచ్చింది, ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మరియు స్థానిక నాయకుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. యశస్విని పట్టు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చిన్న వయసులోనే క్రికెట్ లో అద్భుత ప్రతిభ కనబరుస్తున్న యశస్వి జిల్లా స్థాయికి ఎంపిక కావడం గ్రామానికే గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో జాతీయ జట్టులో స్థానం సంపాదించి, తాళ్ళగొమ్మురు పేరును దేశవ్యాప్తంగా చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండల మాజీ జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, మండల మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్ , వార్డు మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళాలు ,నాయకులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### పెద్దమ్మతల్లి ముదిరాజ్ సంఘం ఈ

## సంవత్సరం రెండవ సంవత్సర వార్షికోత్సవాలు



**నిజామాబాద్ జిల్లా: ఆర్మూర్ అక్టోబర్ 17 ( తొలివార్త ):** ఆర్మూర్ పట్టణంలోని అంకాపూర్ శివారులో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో ఈరోజ ముదిరాజ్ సంఘం కుల పెద్దలు కుల సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు అందరి సమక్షంలో మరి ఈ సంవత్సరం రెండవ సంవత్సరం వార్షికోత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా మరి ఈరోజు పెద్దమ్మ తల్లికి ఉదయమే సంధ్య వేళలో పంచామృతాలతో విశేషంగా అభిషేకాలు నిర్వహించారు. మహిళా ముత్తైదులు అందరు విచ్చేసి దాదాపు 1000 మంది పైగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి గణపతి పూజ గౌరీ పూజ చేసి చండీ హోమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. విచ్చేసిన భక్తులందరికీ పెద్దమ్మతల్లి అన్నప్రసాదాన్ని అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో కుల పెద్దలు ఆలయం సభ్యులు భక్తులందరూ పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో పెద్ద బజార్ ముద్ర సంఘం అధ్యక్షులు బోండ్ల పెద్దలు, రాజాం నగర్ అధ్యక్షులు జంగిడి పెద్ద భోజన, పెద్దమ్మ తల్లి ఆలయ అధ్యక్షులు గాజం మచ్చేందర్, జక్కం ప్రసాద్, బోనాల గోపి, వేముల భోజన, మందుల బాలనందు, సైదు రమేష్, సాంబడి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలచెరువు కి లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి ఏజెన్సీ రైతులు భూములకు సాగునీరు అందించాలి

**మాజీ ఎంపీటీసీ బొర్రా శ్రీనుబాబు డిమాండ్**



**అశ్వాపురం, అక్టోబర్ 17 ( తొలివార్త ):** ఏజెన్సీ గ్రామాల అభివృద్ధి కి కృషి చేసిన రేగా కాంతారావు కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి గిరిజన గూడేల్లో వంతెనలు నిర్మించి,పోడు భూములకు,పట్టాలు, ఇప్పించేలా కృషి చేసిన నాయకుడు, రేగ కాంతారావు, అని, విలేకరులతో,మాజీ ఎంపీటీసీ,బొర్రా, శ్రీనుబాబు, పేర్కొన్నారు. తుమ్మలచెరువు,గొందిగూడెం,గ్రామపంచాయతీలలోనీ ఏజెన్సీ ప్రాంతాల ప్రజలు అత్యవసర పరిస్థితులలో అశ్వాపురం భద్రాచలం పట్టణ ప్రాంతాలకు వెళ్లాలంటే గ్రామాలలో ఉన్నటువంటి (లోతు వాగు) (ఇసుక వాగు)లు, దాటి వెళ్లాల్సి వచ్చేది, కానీ వర్షాకాలంలో వర్షాలు కురిసి వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండగా వాగులపై,సరైన,వంతెనలు,లేకపోవడంతో, వాగులు దాటి వెళ్లాలంటే ఏజెన్సీ ప్రాంతాలలోని ప్రజలు తీవ్ర, ఇబ్బందులు పడేవారని, ఆయన అన్నారు, ఏజెన్సీ ప్రజలు సమస్యలను దృష్టిలో పెట్టుకొని గత ప్రభుత్వంలో రేగ కాంతారావు, ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు,ఎన్నో ఏళ్ల నాటి ప్రజల చిరకాల,కోరికను,గొందిగూడెం,గ్రామపంచాయతీలో ఇసుక వాగు,పై తుమ్మలచెరువు,గ్రామపంచాయతీలో లోతు వాగు,పై, బ్రిడ్జిలు నిర్మించాలని పట్టుదలతో కోట్ల రూపాయల నిధులు తెప్పించి ఏజెన్సీ గ్రామాలలోని వాగులపై,పెద్ద,( బిడ్జిలు,రేగా,కాంతారావు, నిర్మించారని, శ్రీనుబాబు, గుర్తుచేశారు. ఏజెన్సీ ప్రాంత ఆదివాసీల పోడు భూములకు, పట్టాలు, ఇప్పించి ,రైతులకు, ప్రభుత్వ, పథకాల, ప్రయోజనాలు, అందేలా,చర్యలు, తీసుకున్నారని, తెలిపారు. మారెళ్ళపాడు, ఎత్తి,పోతల, పథకం,తో, స్థానిక, ఎమ్మెల్యే చొరవ తీసుకొని, తుమ్మలచెరువు, ఆయకట్టు రైతులకు సాగునీరు అందించే విధంగా కృషి, చేశారని, ఆయన, అన్నారు.అదేవిధంగా ప్రభుత్వం కానీ,స్థానిక ఎమ్మెల్యే పాయం, వెంకటేశ్వర్లు, చొరవ,తీసుకొని, తుమ్మలచెరువు,కి, లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేసి తుమ్మలచెరువు వెంకటాపురం, మావుళ్ళవాయి గొందిగూడెం, గొందిగూడెం, కొత్తూరు, ఎలకలగూడెం,గ్రామపంచాయతీలలో,ఎన్నో ఏళ్ల తరబడి నివాసముంటున్న వ్యవసాయ సాగు,చేస్తున్న ఏజెన్సీ ప్రాంత రైతుల భూములకు సాగునీరు, తుమ్మల చెరువు నుండి లిఫ్ట్ ఇరిగేషన్,పథకం,కింద,గోదావరి,జలాల ద్వారా వ్యవసాయ సాగు చేస్తున్న ఏజెన్సీ ప్రాంతాల భూములకు సాగునీరు అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ, మామిళ్ళవాయి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరైన గాని ఇంతవరకు రోడ్డు పనులు చేపట్టడం లేదని స్థానిక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఎమ్మెల్యే,స్పందించి,మామిళ్ళవాయి గ్రామానికి బీటీ రోడ్డు పనులు ప్రారంభించడం మొదలు పెట్టాలని ఆయన,పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మడకం శరత్, సోయం రాంబాబు,కల్లూరి వీరస్వామి,తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సారపాక పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు కొనకంచి శ్రీను ఆధ్వర్యంలో

**మేజర్ గ్రామ పంచాయతీ ఈవో కి వినతి పత్రం అందజేత**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 17 ( తొలివార్త ):** బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో,గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కరించి, ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించవలసిందిగా వినతి పత్రం సారపాక ఈవో గుగులోతు రవికుమార్ కు ఇచ్చారు.బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలము. మా గ్రామంలో ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న వివిధ స్థానిక సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తూ, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నాము. గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు, తాగునీటి సరఫరాలో ఉన్న ఇబ్బందులు తొలగించాలి.మురుగు కాలువల శుభ్రత పూర్తిగా లోపించింది, పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. చెత్త తొలగింపులో గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. దోమల నివారణ చర్యలు చేపట్టడం లేదు. అంతర్గత రహదారుల మరమ్మతులు తదితర సమస్యలు ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం సంబంధిత అధికారుల బాధ్యత.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం, గ్రామాల అభివృద్ధిపై దృష్టి సారించడం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత.ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల సామాన్య ప్రజలు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి,ఏర్పడుతోంది.గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారం కానప్పుడు వాటిని అధికారుల దృష్టికి తీసుకురావడం ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఉన్న హక్కు.ఈ నేపథ్యంలో, గ్రామంలో నెలకొన్న సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన నిధులు కేటాయించి, సంబంధిత శాఖల ద్వారా తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నాము.కేవలం హామీలకే పరిమితం కాకుండా, ప్రజలకు క్షేత్రస్థాయిలో ఫలితాలు కనిపించేలా చర్యలు తీసుకోవాలి.ప్రజా సమస్యల పరిష్కారం ఎవరి దయాదాక్షిణ్యాలపై ఆధారపడినది కాదు.అది ప్రజలకు అందాల్సిన కనీస సౌకర్యం, ప్రభుత్వ బాధ్యత. ప్రజల ఇబ్బందులను నిర్లక్ష్యం చేయకుండా, ఈ వినతిపత్రంలో పేర్కొన్న సమస్యలకు పరిష్కారం చూపి, గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నాము.అదేవిధంగా, ప్రస్తుతం బతుకమ్మ పండుగ సందర్భంగా గ్రామంలోని బతుకమ్మ గద్దెల పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రత, తగిన వీధి దీపాలు, విద్యుత్ లైటింగ్, చెత్త తొలగింపు వంటి ఏర్పాట్లు చేపట్టాలి.మహిళలు, యువతులు,గ్రామ ప్రజలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బతుకమ్మ వేడుకల్లో,పాల్గొనేలా,అవసరమైన,సౌకర్యాలు కల్పించాలి.పండుగ సమయంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించి, సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము.కావున, మా గ్రామంలో నెలకొన్న స్థానిక సమస్యలతో పాటు బతుకమ్మ పండుగకు అవసరమైన ఏర్పాట్లను కూడా ప్రాధాన్యతతో పరిగణనలోకి తీసుకొని, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టవలసిందిగా ప్రజల పక్షాన కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సారపాక పట్టణ టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్,జలగం,జగదీష్, మండల నాయకులు,చల్లకోటి. పూర్ణ, సోము. లక్ష్మీ చైతన్య రెడ్డి, కనకా చారి, భూక్య శ్రీను, దారం కృష్ణారెడ్డి, ఆంజనేయులు, కర్రీ నాగేశ్వరరావు, పంగి సురేష్, మోహన్, గుల్ మహమ్మద్, బి ఆర్ ఎస్ మహిళ నాయకులు వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి ఆరాధన బతుకమ్మ పండుగ తెలంగాణ జానపద సంస్కృతికి నిలువుటద్దం



**అక్టోబర్ 17 ( తొలివార్త ):** తెలంగాణ ప్రాంత సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే సంబరం బతుకమ్మ పండుగ. దసరా నవరాత్రుల సమయంలో బతుకమ్మ ఉత్సవాలను వైభవ పీతంగా జరుపుకుంటారు. తెలంగాణ ప్రాంతమంతా మారుమ్రోగిపోయే సంబరం బతుకమ్మ పండుగ రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మతో సీతాకోకచిలకల్లా పోటీలు పడేలా అందంగా అలంకరించుకున్న ఆడపిల్లలు తమ సంతోషాన్ని బాధలను బాణీ కట్టి వినిపించే పాటలతో, పాటకు అనుగుణంగా లయబద్ధంగా కదిలే అడుగుల ఆటలతో సాగే జాతర బతుకమ్మ పండుగ. పండుగలు ప్రజల సంబరాల నుంచి పుట్టుకొస్తాయి ఆటపాటలతో ఆనందముతో ప్రజలు తమ సంతోషాన్ని పంచుకునే పండుగలు బతుకమ్మ పండుగ అతి ముఖ్యమైనది ప్రపంచంలో మరీ ఎక్కడ లేని అరుదైన సంస్కృతి సంప్రదాయ పండుగ అందమైన బతుకమ్మలు ప్రకృతి సిద్ధమైన పూల ఆకర్షణీయంగా అలంకరించే ఆడపడుచుల ఆనంద కేళి. తెలంగాణకు తలమాలికమైన పండుగ బతుకమ్మ ఇది స్త్రీలకే పరిమితమైనదిగా ప్రశస్తి పొందింది బతుకమ్మ పండుగ కంటే ముందు బొడ్డెమ్మ పండుగను చేసుకుంటారు. తెలంగాణకే పరిమితమైన స్త్రీల పండుగలలో బతుకమ్మ పండుగ ఈనాడు ప్రపంచవ్యాప్తంగా ఎంతో ప్రశస్తి పొందింది. తెలంగాణ జానపద స్త్రీల సంప్రదాయాలతో వెల్లి విరిసే పూల పండుగ బతుకమ్మ పండుగ, ధనిక,, బీద, కులమత విబేధాలు లేకుండా ఐక్యంగా జరుపుకునే బతుకమ్మ పండుగ ఆట పాటల ద్వారా బాధలు, కష్టాలు, మరచి పోయి అందరు కలిసి సమిష్టిగా ఆడుకోవడం వలన మానసిక ఉల్లాసం కలుగుతుంది. స్త్రీల సౌభాగ్యప్రదాయినీ అయిన గౌరీ దేవియే బతుకమ్మ. బ్రతుకు ం అమ్మ = బతుకమ్మ అంటే బతికించే అమ్మ లేదా బ్రతికిన అమ్మ. బ్రతుకమ్మ అయ్యిందని భావిస్తున్నారు. వ్యవహారిక భాషలో ఇది క్రమంగా 'బతుకమ్మ'గా మారింది. అందమైన పువ్వులతో రూపొందించే ఈ బతుకమ్మలు లక్ష్మీదేవి, పార్వతీ దేవి అంశంగానూ, పేరంటాలుగానూ, ప్రకృతికి ప్రతిరూపంగానూ శ్రీచక్ర శోభితంగానూ శోభిల్లుతున్నారు. భాద్రపద పౌర్ణమి వెళ్లిన పంచమి రోజున బొడ్డెమ్మ పేరుగల గౌరమ్మను పుట్ట మన్నుతో చేసి పసుపు కుంకుమలతో అలంక రిస్తారు. ప్రతిరోజు సాయంత్రం వేళ మహిళలు, యువతులు బొడ్డెమ్మ చుట్టూ ప్రదక్షిణ చేస్తూ, ఆడుతూ, బతుకమ్మ పాటలు పాడుతూ తొమ్మిది రోజులు ఈ పండుగను చేస్తారు. ఆ తర్వాత మహాలయ అమావస్యను 'ఎంగిలి పూల అమావాస్య' అని వ్యవహరించి, చివరి రోజును 'సద్దుల బతుకమ్మ'గా జరుపుకుంటారు. సంస్కృతి, సంప్రదాయాలు తెలంగాణకు తలమానికమైన పండుగ బతుకమ్మ, భాద్రపద మాసంలో విరివిగా వికసించే రకరకాల రంగు రంగుల పూలతో తెలంగాణ ప్రాంత స్త్రీ మూర్తులు ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే గొప్ప పూల పండుగ బతుకమ్మ, తెలుగు సంస్కృతికి, జానపద సంప్రదాయాలకు ప్రతీకగా నిలు స్తుంది. బతుకమ్మ పండుగ పుట్టు పూర్వోత్తరాలను తెలియజేసే ఒక కథ. ఇది పురాణాలకు సంబంధించినది. గౌరీదేవి మహిషాసురుడిని వధించి, అలస్తి ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి రోజున ఒక్కసారిగా స్పృహ కోల్పోతుంది. ఆమెను మళ్లీ ఆ స్థితి నుంచి బయటకు తీసుకుని రావడానికి స్త్రీలంతా కలిసి దేవిని వేడుకున్నారట. దశమి నాడు దేవి స్పృహలోకి వచ్చిందని పురాణాలు పేర్కొంటున్నాయి. దేవి పునర్జీవించిందని నాటి నుంచి బతుకమ్మ అని ఆమెను స్మరిస్తూ పండుగ చేసుకోవడం అనాదిగా వస్తోందని శాస్త్రాలు తెలియ వేస్తున్నాయి. మరో పౌరాణిక గాథలో చోళదేశాన్ని పాలించిన రాజు నిర్మాంగుడు. ఆయన భార్య సత్యవతి. వారికి వందమంది కుమారులు జన్మించినా పుత్రశోకం తప్పలేదు. దీంతో తపస్సు చేసి శ్రీలక్ష్మినే తన కుమార్తెగా జన్మించాలని ప్రార్థించారట. వారి కోరికను మన్నించి లక్ష్మీదేవి కుమార్తెగా ఆ ఇంట జన్మించింది. ఆ శిశువును చూసి దేవతలు, ముని పుంగవులు చల్లంగ బతుకుమని బ్రతుకమ్మగా దీవించారని, అందుకే ఆమె బతుకమ్మ అయ్యింది. శ్రీమహావిష్ణువు చక్రాంకుడనే పేరుతో రాజు వేషంలో వచ్చి బ్రతుకమ్మను వివాహం చేసుకున్నాడని గ్రంథాలు పేర్కొంటున్నాయి. శ్రీలక్ష్మీదేవియూ ఉయ్యాలో, సృష్టి బతుకమ్మాయే ఉయ్యాలో - పుట్టినా రీతి జెప్పె ఉయ్యాలో బట్టు నరసింహ కవి ఉయ్యాలో, ధర చోళ దేశమున ఉయ్యాలో ధర్మాంగుడను రాజు ఉయ్యాలో, ఆ రాజు భార్యయు ఉయ్యాలో, అతి సత్యవతియుండ్రు ఉయ్యాలో, నూరు నోములు నోచి ఉయ్యాలో, నూరు మందిని గాంచె- వారు శూరులయ్య వైరులచే హతమైరి. అంటూ అలనాడు బతుకమ్మ పుట్టడానికి కారణాల్ని చెపుతూ చివరన పుట్టిన బిడ్డ కూడా మృత్యువాత పడుతుందేమోనని భయపడగా, కశ్యప, అత్రి, వశిష్ఠ మునివరులు ఆ బిడ్డను దీవించి 'బతుకమ్మ' అని పేరు పెట్టినారట పూర్వం, తనకు పుట్టిన సంతానం పురిటిలోనే చనిపోతుంటే భగవంతుని ప్రార్ధించి ఈసారైన తన సంతానం బతకాలని కోరినదై ఆ సంతానం బ్రతికినందున 'బ్రతుకమ్మ' అనే పేరు పెట్టుకోగా ఆనాటి నుండి 'బతుకమ్మ' అనే పేరు పెడితే బతకనివారు బతుకుతారని ఓ విశ్వాసం జానపదుల్లో ఏర్పడిందని తెలిపే అత్యంత పామరులు కూడా అర్థం చేసుకునే రీతిలో ఉయ్యాల పాటలు పుట్టినాయి. శ్రీలక్ష్మి నీ మహిమలూ గౌరమ్మ చిత్రమై తోచునమ్మా-భారతీ సతివయ్యు బ్రహ్మ ఇల్లాలివై పార్వతీ దేవివై పరమేశు హరికినీ రాణివై- పడగ శ్రీలక్ష్మివయ్యూ గౌరమ్మ భార్యవైతివి హరికి అని లక్ష్మి గుణగణాలు, ఆమె రూపురేఖల సౌందర్యాన్ని లీలను తెలుపుతూ కారుణ్యమున నేలుమీ గౌరమ్మ కల్పాయువొసగి మాకు అంటూ ఈ పాట శ్రీలక్ష్మీ నీకర్పితంబుగా నీ పాద పద్మముల్-నేనమ్మి రచియిస్తి చేపట్టి మమ్మేలుమీ గౌరమ్మ రూపభాగ్యంబు లిచ్చీ అని కవి కీ.శే. కాంచనపల్లి నరసింహరాజు ఓరుగల్లు సమీపమున మొగిలి చెర్లయను గ్రామవాసి రచించినట్లు, వారి వంశీయుల నుండి 28.12.1952లో డాక్టర్ బిరుదు రాజు రామరాజు స్వీకరించినట్లు తన 'తెలంగాణ పల్లెపాటలు' అనే సంకలనంలో 'ఉయ్యాల పాటలు' శీర్షికలో ప్రచురించినారు. ఇలా బతుకమ్మ పుట్టు పూర్వోత్తరాలు తెలిపే కథలు ఎన్నో. కాకతీయుల వంశస్థురాలైన రుద్రమదేవి కాలంనాటిదీ బతుకమ్మ అని పెద్దలు చెబుతారు. ఓరుగల్లు రాజ్యాన్ని ఒక స్త్రీ మహారాణిగా పాలించడం సహించని సామంతరాజులు ఆ రాజ్యంపై తిరుగుబాటు చేయడానికి ప్రయత్నించగా పద్మనాయకరాజులు, సామంత రాజులు కొందరు రుద్రమదేవికి మద్దతుగా నిలిచి యుద్ధం చేశారని, శత్రురాజులతో, పోరాడుతున్న సమయంలో శత్రువులు ఆమెను వెన్నుపోటు పొడవబోగా ఒక స్త్రీ అడ్డుపడి తాను చనిపోతూ రాణిని బతికించిందని, చనిపోతూ 'బతుకమ్మ' అని రుద్రమదేవిని దీవించిందని అదే పేరుతో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లుగా పలు కథనాలు. ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు నవరాత్రుల వేడుకలతో పాటు జరిపేదే బతుకమ్మ పండుగ. ఈ పాడ్యమికి ముందు భాద్రపద బహుళ పంచమినాటి నుంచి తొమ్మిది రోజులు, మహాలయ అమావాస్య వరకూ 'బొడ్డెమ్మ పండుగ' నిర్వహిస్తారు. ఆంధ్రలో గొబ్బి, తెలంగాణలో బొడ్డెమ్మలల్లో సామ్యత ఎక్కువగా కనిపిస్తుంది. ఈ బతుకమ్మ ఆట తమిళనాడులోని 'కుమ్మి' కేరళలోని 'కైకొట్టి' కళ, గుజరాత్లోని 'గర్భా' తోనూ, రాజస్థాన్లోని 'గంగోర్' వాట్యంతో దగ్గరి పోలికలు ఉన్నట్లుగా తెలుస్తోంది. బతుకమ్మ నవరాత్రుల్లో తొలి రోజు పండుగను ఎంగిలి పువ్వు అంటారు. ఒకరోజు ముందుగానే బతుకమ్మను పేర్చడానికి పువ్వులను ముందే తెంపి నీళ్ళల్లో వేసి, మరునాడు వాటిని ఉపయోగిస్తారు. కనుక అవి ఎంగిలి అవుతాయని, ఆ రోజు బతుకమ్మను ఎంగిలి పువ్వు బతుకమ్మగా పేర్చి వాయనంగా వక్కలు, ఆకులు, సత్తుపిండి పంచుతారు. రెండో రోజు గునుగు, తంగేడు, రుద్రాక్ష, బంతి, చేమంతి పూలతో రెండంతరాల ఎత్తులో పేర్చి శిఖరంపై గౌరమ్మను ఉంచి సమీపాన గల చెరువుల్లో నిమజ్జనం చేస్తారు. ఈరోజు నువ్వుల ఉండలు, సత్తుపిండి పంచుతారు. బతుకమ్మను మూడంతరాలుగా మూడవ రోజు చేమంతి, మందార, సీతమ్మ జడ, రుద్రాక్ష, పూలతో తామర పత్రాలతో అందంగా పేర్చుతారు. ఉదయం పూజించి, సాయంత్రం ఆటపాటతో ఆడి, సేద తీరిన పిదప గౌరమ్మను ఇతర స్త్రీలకు వాయనంగా ఇస్తూ పెసర, పంచదార, బియ్యం నానబోసి బెల్లంతో చేసిన ముద్దలను నైవేద్యంగా సమర్పిస్తారు. నాలుగోరోజు తంగేడు పూలతో, మందార పూలతో నాలుగుంతరాల బతుకమ్మను పేర్చి శిఖరంపై గౌరమ్మను ఉంచుతారు. బియ్యపు పిండి బెల్లంతో కలిపి ముద్దలుగా చేసి వాయనంగా ఇస్తారు. అయిదోరోజు, ఇలా తొమ్మిది రోజుల వరకు రకరకాల పూలతో నిత్యం బతుకమ్మను పేర్చి సాయంత్రం ఆడి, పాడి నైవేద్యాలను పంచుతూ వాయనం ఇస్తూ తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మగా జరుపుతారు. ఈరోజు ఇత్తడి పళ్లెంలోగానీ వెదురు సిబ్బిలోగానీ, గుమ్మడి ఆకుల్ని పరచి గునుగు పూలను శీర్షా భాగాన్ని చిన్నగా తృంచి, కింది భాగాన్ని కట్టలుకట్టలుగా కట్టి పలు రకాల రంగులద్ది, ఎర్ర తంగేడు, పచ్చ తంగేడులను సరిగ్గా మడతవేసి పెడతారు. వీటితోపాటు బంతి, చామంతి, మందార, జిల్లేడు, రుద్రాక్ష, ముందుగానే సేకరించుకున్న రంగు రంగు పూలను, గునుగు పూలను ముందుగా వలయాకారంలో పేర్చి, మధ్యలో ఏర్పడిన ఖాళీ స్థలంలో తంగేడు ఆకుల్ని నింపుతూ త్రికోణాకారంలో భక్తితో, శక్తికొలది పూలు అంతరాలుగా పేర్చుతారు. బతుకమ్మ శిఖర భాగంలో పసుపు గౌరమ్మను ఉంచుతారు. పెద్ద బతుకమ్మతోపాటు పిల్ల బతుకమ్మను కూడా పేర్చడం ఆచారం. తల్లి బతుకమ్మ, పిల్ల బతుకమ్మ అంటారు. పేర్చిన బతుకమ్మను ఇంట్లో దేవుని దగ్గర ముగ్గువేసి పీఠంపై పెడతారు. సాయంత్రం స్త్రీలు సంప్రదాయ బద్ధమైన దుస్తులు ధరించి, దేవాలయ ప్రాంగణంలోగానీ, కూడళ్ళలోగాని, వాడలలోని అన్ని బతుకమ్మ లను ఒకచోటికి చేర్చుతారు. మధ్యలో బతుకమ్మలను పెట్టి వలయాకారంగా తిరుగుతూ, లయబద్ధంగా బతుకమ్మ జీవన చరిత్ర పాటలను, దేవతా కథల్ని, ఆధునిక కథల్ని ఉయ్యాల పాటల రూపాల్లో పాడుతూ అలసిపోయిన తరువాత బతుకమ్మను సమీపంలో గల చెరువులలో, కుంటల్లో నిమజ్జనం చేసి వేరుశనగ, నువ్వులు, కొబ్బరి, పుట్నాలతో చేసిన పొడులను అన్నంలో కలిపి తయారు చేసుకొన్న సద్దులను, పులిహోరీర, సజ్జపిండితో రొట్టెలు చేసి బెల్లంతో కలిపి దంచి ముద్దలు కట్టుకొని తెచ్చుకున్న 'మలీద' ముద్దలు పెరుగు సద్ది, గౌరమ్మకు నైవేద్యంగా పెట్టిన వాటిని పడతులందరూ పంచుకొని తింటారు. తిరుగు ప్రయాణంలో మళ్ళీ పాటల సందడి. "పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా - పోయి మీ అత్తగారింట్లో బుద్ధి కలిగుండు ఎవరేమన్ననూ ఎదురాడకమ్మా- పూలు పత్రి పెట్టి నిన్ను పూజించాము - పై యేటి వరకు- పైలంగ మము జూడు జయము జయము గౌరమ్మ, జయము గౌరమ్మ" అంటూ బతుకమ్మను సాగనంపుతారు. ఈ నవమినాటి బతుకమ్మనే 'సద్దుల 'బతుకమ్మ' అంటారు. తెలంగాణ జానపద సంస్కృతికి, సంప్రదాయానికి నిలువుటద్దం బతుకమ్మ పండుగ.



"కావ్యసుధ "

" క్షేత్ర వాఙ్మయ సార్వభౌమ"

"ఆధ్యాత్మిక సాహితీ వ్యాసభూషణ్ " 9247313488

భాగ్యనగరం

# గుర్రంపోడు రామాలయంలో వైభవంగా అన్నదానం

**హాజరైన తహసీల్దార్ కరుణశ్రీ, ఎస్సై వెంకన్న.. దాతలకు ఘన సన్మానం**



**గుర్రంపోడు అక్టోబర్ 17 ( తొలివార్త ):** గుర్రంపోడు మండల కేంద్రంలోని రామాలయ ప్రాంగణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీరామ్ యూత్ భవానీ మాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తహసీల్దార్ కరుణశ్రీ, ఎస్సై వెంకన్న ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.గత మూడేళ్లుగా అమ్మవారి విగ్రహాన్ని విరాళంగా అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేడి వెంకన్నను కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. ఉత్సవాల నిర్వహణకు ఆర్థికంగా, వస్తురూపంలో సహకరించిన దాతలను కూడా ఘనంగా సత్కరించారు. ఆలయ అర్చకులు మోపూరి కిరణాచార్యులు, గురుస్వామి మోపూరి గోవర్ధన చారి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, దీక్షా స్వాములు అన్నదానంలో పాల్గొన్నారు.

**ఈ నెల 19న లక్కీడ్రా**

దసరా నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా అక్టోబర్ 19న సోమవారం ఉదయం 11 గంటలకు లక్కీ డ్రా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. రూ.251 కూపన్‌తో పాల్గొనే అవకాశం కల్పించగా, విజేతలకు బంగారు ముక్కెర, నాలుగు తులాల వెండి లక్ష్మీదేవి ప్రతిమ, పట్టు చీరను బహుమతులుగా అందించనున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్, సర్పంచ్ జాల యాదయ్య, ఉప సర్పంచ్ మేకల కోటిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ జాల పెద్ద సత్తయ్య, వెలుగు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐ నందగిరి వెంకటేష్ గౌడ్ ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు





**చౌటుప్పల్ అక్టోబర్ 17 ( తొలివార్త ):** చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐ నందగిరి వెంకటేష్ గౌడ్ తండ్రి నందగిరి పెంటయ్య గౌడ్ ఇటీవల పరమపదించారు.విషయం తెలుసుకున్న మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పబ్బు రాజు గౌడ్ నందగిరి పెంటయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,బ్లాక్ మరియు మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి,మండల అధ్యక్షులు బోయ దేవేందర్,టౌన్ అధ్యక్షులు కాసర్ల శ్రీనివాస్ రెడ్డి,మాజీ సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్,పస్తం గంగారాం,గ్రామ శాఖ అధ్యక్షులు నందగిరి పరమేశ్ గౌడ్,భీమిడి మల్లారెడ్డి,పల్లె వెంకటేష్ గౌడ్,నందగిరి యాదయ్య,ఆవుల రాజు,అంతటి బాలరాజు,వల్లకాటి అనిల్,ఇప్ప వెంకటేష్,వర్కాల కుమార్,ఎర్రగొని లింగస్వామి,దుబ్బాక ఆకాష్,సుర్వి మహేశ్,సందగల్ల కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# నూతన ట్రాఫిక్ ఎస్ఐ కేశవ్ ను సన్మానించిన జిల్లా ఆటో యూనియన్ జేపీసీ చైర్మన్ శంకర్



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 17 ( తొలివార్త ):** భద్రాచలం పట్టణ కేంద్రంలోని నూతన ట్రాఫిక్ ఎస్సై పడాల కేశవులు ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి, పూల బోకే చేతికి అందించి శుభాకాంక్షలు తెలిపిన భద్రాది కొత్తగూడెం జిల్లా ఆటో యూనియన్ జేపీసీ చైర్మన్ మర్మం శంకర్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలపై, గంజాయి డ్రగ్స్ అల్లరి మూకలపై మాదకద్రవ్యాలపై కఠినంగా వ్యవహరిస్తూ ప్రజలకు, అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# కార్డులు రాక వైద్యం అందక పెన్షనర్ల పాట్లు.

**పెన్షనర్ల బకాయిలు చెల్లింపులు ఎప్పుడు.**

**పెన్షనర్ల ఉద్యమాలకు సిద్ధం కండి.**

**ఎస్జిపిఏటి జిల్లా నేత పరిష పుల్లయ్య.**



**ఖమ్మం అక్టోబర్ 17 ( తొలివార్త ):** సమస్యల వలయంలో ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఫిన్షనర్లు ఉద్యమాలకు సిద్ధం కావాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిష పుల్లయ్య పెన్షనర్లను కోరారు. శనివారం ఎస్జీపీఏటి జిల్లా కార్యనిర్వాహక వర్గ సమావేశం కృషి భవన్ లో జరిగింది. సమావేశంలో జిల్లా అధ్యక్షులు పరిష పుల్లయ్య మాట్లాడారు ఐదు నెలలుగా పెన్షనర్లు ఉద్యోగుల నుండి హెల్త్ స్కీమ్ ప్రీమియం మినహాయిస్తున్నప్పటికీ లబ్ధిదారులకు ప్రకటించిన విధంగా హెల్త్ కార్డులు ఇవ్వడంలో అస్వస్థతకు గురి అయిన ఫిక్షనర్లు ఉద్యోగులకు వైద్యం అందించడంలో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని ఎస్ జి పి ఏ టి జిల్లా అధ్యక్షులు పరిష పుల్లయ్య విమర్శించారు. హెల్త్ కార్డులో సవరణ మార్పులు తొలగింపులకు ఆప్షన్ ఇస్తే వేలాది పెన్షనర్లకు హెల్త్ కార్డులు వస్తాయని పెన్షనర్లకు ఈ సౌకర్యం కల్పించడానికి రాష్ట్ర అధికారులు అలసత్వం వహిస్తున్నారని పెన్షనర్లు నేత పుల్లయ్య పేర్కొన్నారు. 20 24 మార్చి తర్వాత ఉద్యోగ విరమణ చేసిన పెన్షనర్ల బకాయిలు చెల్లింపులలో విపరీత జాప్యం నివారించాలని బకాయపడ్డ మూడు విడతల డిఆర్ మంజూరు చేయాలని పిఆర్సి నివేదికను బహిర్గతం చేసి తక్షణం దానిని అమలు చేయాలని అదే విధంగా 20 24 తర్వాత ఉద్యోగ విరమణ చేసిన పెన్షన్లకు ప్రతినెల డిఆర్ బిల్లులు ఉద్యోగ విరమణ చేసిన చోట చేయించడం చాలా కష్టతరమవుతుందని డిఆర్ ఏరియాల్ బిల్లులు ట్రెజరీలో చేసే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని పెన్షనర్ల కోసం ప్రత్యేక డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర రాజధాని హైదరాబాదులోనూ అన్ని జిల్లా కేంద్రాల్లో పెన్షనర్ల కోసం పెన్షనర్ల భవనాలు నిర్మించాలని డిసెంబర్ 17 పెన్షనర్ల దినోత్సవం జిల్లా రాష్ట్ర స్థాయిలో నిర్వహించాలని ఎస్జీపిఏటి జిల్లా అధ్యక్షులు పరిష పుల్లయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పెన్షనర్ల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వ స్పందన సరిగలేదని రాష్ట్ర కార్యదర్శి వి మేరి ఏసు పాదం విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని జిల్లా ప్రధాన కార్యదర్శి రాయల రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంయుక్త అధ్యక్షులు కనపర్తి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు పెద్దమల్ల సత్యనారాయణ కొలికొండ శరత్ బాబు ఉడుగు వెంకటేశ్వర్లు కే శ్యామ్సుందర్ జిల్లా కార్యదర్శిలు తాడి అంజలి భోజడ్ల కృష్ణకుమారి బెల్లం రాధాకృష్ణమూర్తి కనపర్తి నాగప్రసాద్ ఉడుగు సుధాకర్ రావు పి వి ఆర్ కే ప్రసాద్ మహమ్మద్ హుస్సేన్ చాపలమడుగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# 20 లక్షల రూపాయలతో శ్రీ మహాలక్ష్మి దేవిగా అమ్మవారి అలంకరణ

**జై కేసారం గ్రామంలో ఏడో రోజు శ్రీ మహాలక్ష్మి దేవిగా అమ్మవారి దర్శనం**



**చౌటుప్పల్ అక్టోబర్ 17 ( తొలివార్త ):** మండలంలోని జై కేసారం గ్రామంలో పోస్ట్ ఆఫీస్ వద్ద శ్రీశ్రీశ్రీ భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజు అమ్మవారు అష్టైశ్వర్య ప్రదాయిని శ్రీ మహాలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని ఆకుపచ్చ చీరతో సర్వాంగ సుందరంగా అలంకరించి, రూ.20,19,000 లక్షల విలువైన నగదు నోట్లతో ప్రత్యేకంగా అలంకరించారు. ధన, ధాన్య, ధైర్య, విజయ, సౌభాగ్యాలను ప్రసాదించే శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకోనుంది. తామర పువ్వుపై ఆసీనురాలై, సకల శుభాలను ప్రసాదించే అమ్మవారి దర్శనం సర్వమంగళకరమని భక్తుల విశ్వాసం. అమ్మవారి కృపాకటాక్షాలు గ్రామ ప్రజలతో పాటు సమస్త భక్తులపై ఉండాలని, అందరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని భక్తులు ప్రార్థిస్తున్నారు,

# అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు**



**పినపాక, అక్టోబర్ 17 ( తొలివార్త ):** పినపాక నియోజకవర్గంలోని ప్రజలకు పేద,మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం,ఆహార భద్రతకు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పేద ప్రజలకు పెద్దపీట వేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు అన్నారు. పినపాక మండలంలోని మండల రెవెన్యూ అధికారి (ఎంఆర్ఓ) కార్యాలయంలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని లబ్ధిదారులకు కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మార్గదర్శకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు పారదర్శకంగా రేషన్ సరుకులు అందించేందుకు అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు రేషన్ కార్డులు ఆహార భద్రతకు ముఖ్యమైన ఆధారమని, ప్రభుత్వ నిబంధనలు, అర్హతలను బట్టి వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు పొందేందుకు కూడా ఉపయోగపడతాయని వివరించారు.ప్రజలకు ఇచ్చిన హామీల అమలుతో పాటు సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పినపాక నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి, పేద కుటుంబాల సంక్షేమానికి తన వంతు కృషి నిరంతరం కొనసాగిస్తానని పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంఆర్ఓ, సంబంధిత శాఖల అధికారులు, మండల అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పిట్టలదొరవేషంలో సామాజిక చైతన్యానికి రాష్ట్రవ్యాప్తంగా శ్రీకారం

**పిట్టలదొరగా ప్రభుత్వ ఉపాధ్యాయులు రాచకొండ ప్రభాకర్ వినోదన్న ప్రచారం**



**ఖమ్మం అక్టోబర్ 17 ( తొలివార్త ):** గంజాయి డ్రగ్స్ కు దూరంగా ఉండాలి రోడ్డు భద్రత నియమాలు పాటించాలి పిట్టలదొర వేషం ఆశయంతో కూడిన మాటలు ఆలోచింపజేసే సందేశాలు ఇలా తనదైన శైలిలో ప్రజల్లో సామాజిక చైతన్యం పరుస్తున్నారు సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ సాధారణంగా వినోదాన్ని పంచే పిట్టలదొర వేషధారణకు సామాజిక బాధ్యతను జోడించారు. మొత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని వాటి వల్లే కలిగే సామాజిక ఆర్థిక మానసిక శారీరిక అనర్థాలపై అవగాహన పెంపొందించుకోవాలని సందేశం ఇస్తున్నారు. అదే సమయంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించాలని కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలని వాహనాలు నడిపే వారు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పిలుపునిస్తున్నారు. అందరినీ నవ్విస్తూనే ఆలోచన చేస్తూ సాధారణంగా పిట్టలదొర దసరా పండుగ సందర్భంగా గ్రామాలలో తన మాటల్లో గారెడితో నవ్వులు పోయిస్తూ ఎంతోకొంత యాచన చేస్తాడు కానీ అక్కడ మాత్రం డ్రగ్స్ గంజాయి నివారణ మరియు రోడ్డు భద్రతపై ఆలోచింపజేసే విధంగా శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని న్యూ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో గంజాయి డ్రగ్స్ రోడ్డు భద్రత సందేశం మరియు వినోదాత్మక వేషధారణతో ప్రజలను ఆకట్టుకుంటూ సామాజిక సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లడమే ఈ ప్రయత్నంలోని ప్రత్యేక మాటల్లో హాస్యం ఉన్న సందేశంలో సామాజిక బాధ్యత కనిపిస్తుంది యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతకు ప్రాధాన్యతమిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈ ప్రచారం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం అలాగే మరుగునపడిన జానపద కళాకారులు కూడా వెలికితీయడం తన వంతు బాధ్యతగా భావిస్తున్నాను.

# మార్కండేయ స్వామి దేవస్థానంలో 37వ వార్షిక శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలు

**మహాలక్ష్మి అవతారంలో దర్శనమిచ్చిన అమ్మవారు**

**ఘనంగా కుంకుమార్చన,అన్నదానం**





**చౌటుప్పల్, అక్టోబర్ 17 ( తొలివార్త ):** చౌటుప్పల్ మున్సిపాలిటీ శ్రీ శివభక్త మార్కండేయ స్వామి దేవస్థానం ఆవరణలో 37వ వార్షిక శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాలను పురస్కరించుకొని శనివారం అమ్మవారిని శ్రీ మహాలక్ష్మి దేవి అవతారంలో అలంకరించారు.గోశిక రవి-శ్రీలత దంపతుల సౌజన్యంతో చేనేత పట్టు వస్త్రంతో అమ్మవారిని అలంకరించి,మహిళా భక్తులచే కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం 12:30 గం.లకు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, చౌటుప్పల్ చేనేత సహకార సంఘం అధ్యక్షులు బడుగు మోహన్ బాబు,19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్,మాజీ ఎంపీటీసీ పెద్ది కృష్ణ లు విచ్చేసి అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం శ్రీ దుర్గాదేవి ఉత్సవ కమిటీ అధ్యక్షులు గోలి శ్రీనివాస్ అధ్యక్షతన జరుగగా దేవస్థాన కమిటీ అధ్యక్షులు బడుగు జయప్రకాష్,ఉపాధ్యక్షులు నోముల రఘునాథ్,గోశిక బాలాజీ,గోశిక చంద్రకళ నరసింహ,కోశాధికారి బడుగు సుజాత నరసింహ,సాంస్కృతిక కార్యదర్శి బడుగు క్రాంతి కుమార్,ప్రచార కార్యదర్శి కర్నాటి జనార్దన్,సమన్వయ కార్యదర్శులు బాల్యం అనిల్ కుమార్,గుర్రం సంతోష్ కుమార్,ధర్మకర్తల మండలి సభ్యులు కందగట్ల బిక్షపతి,బడుగు లక్ష్మయ్య,చిక్క నర్సింహ,బడుగు శ్రీరాములు,గుర్రం వెంకటేశం,వనం ధనుంజయ,గుర్రం పాండురంగ,గోశిక నరసింహ,చేనేత సహకార సంఘం ఉపాధ్యక్షులు గోశిక శ్రీకాంత్,ప్రధాన కార్యదర్శి కాటబత్తిని భీమయ్య,దుర్గా మాతృమండలి ప్రముఖ్ బడుగు సావిత్రి,భావన ఋషి కళానికేతన్ కార్యవర్గ సభ్యులు,దుర్గా ఉత్సవ కమిటీ పూర్వ అధ్యక్షులు,చేనేత పారిశ్రామిక సంఘం,చేనేత కార్మిక సంఘం,దుర్గా మాతృమండలి సభ్యులు,భక్తులు, మహిళలు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితులు అందరికీ న్యాయం చేయాలి

**రాష్ట్రంలో పది బాండ్ల వెరిఫికేషన్ సెంటర్లు ఏర్పాటు చేయాలి.**

**అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పాశ్య పద్మ.**



**ఖమ్మం అక్టోబర్ 17 ( తొలివార్త ):** తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలనకు 10 కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజయవాడ కేంద్రంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కోర్టు వెంటనే అమలులోకి తేవాలని త్వరగా అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పద్మా తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఖమ్మం జిల్లా సమావేశం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అధ్యక్షతన ఖమ్మం సిపిఐ గిరిప్రసాద్ భవన్ నందు శనివారం జరిగింది. ఈ సందర్భంగా పాశ్య పద్మ మాట్లాడుతూ గడిచిన 12 సంవత్సరాలుగా పోరాడుతున్న పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి అగ్రిగోల్డ్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ బాధితుల బాండ్ల పరిశీలనకు రాష్ట్రంలో 10 కేంద్రాలు ఏర్పాటు చేయాలని లేకపోతే బాధితులు వందల కిలోమీటర్ల దూరం ప్రయాణం చేయాల్సి వస్తుందని తద్వారా వారిపై ఆర్థిక భారం పడుతుందని చెప్పారు. తెలంగాణలో మూడుకు బదులుగా 10 కేంద్రాలు ఏర్పాటు చేస్తే బాధితులకు సౌలభ్యంగా ఉంటుందని సూచించారు. అగ్రిగోల్డ్ బాధితులు ధైర్యంగా ఉండాలని సమస్య పరిష్కారానికి అసోసియేషన్ నాయకులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని చెప్పారు. కోర్టు పర్యవేక్షణలో అగ్రిగోల్డ్ భూములకు వేలం నిర్వహించాలని భూమలను చిన్నచిన్న కమతాలుగా చేసి బహిరంగ వేలం ద్వారా విక్రయించడం వలన అధిక మొత్తంలో డబ్బు సమకూరుతుందని అన్నారు. అనంతరం ఖమ్మం జిల్లా నూతన కమిటీని 23 మందితో ఎన్నుకోవడం జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా ఎర్రబాబు గుడిమెట్ల రజిత సహాయ కార్యదర్శిలుగా చింతల రమేష్ బొడ్డు నరేందర్ పి వి ఎస్ వి రాజు ఉపాధ్యక్షులుగా మీ పుష్ప ఎం లక్ష్మి నల్లమోతు సునీత కోశాధికారిగా వరికొల్లు లక్ష్మీనారాయణ కార్యవర్గ సభ్యులుగా వై నర్సిరెడ్డి కే నరసింహ చారి జయ ప్రకాష్ వడ్లమూడి సైదులు సిహెచ్ రవీంద్ర చారి రాములు జె శోభారాణి టి రమేష్ బాబురావు భీమారావు కే సూర్యనారాయణ పసుమర్తి సతీష్ పి మోహన్ రావు ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు వీరజ మైలవరపు లక్ష్మి వి మధుసూదన్ రావు పి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# రాయమాదారం వరకు గోదావరి జలాలు సరఫరా కొనసాగించి పంటలు ఎండిపోకుండా కాపాడాలి

**ఏన్కూర్ మండలంను కరువు జాబితాలో చేర్చాలి.**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ.**





**ఏన్కూర్ అక్టోబర్ 17 ( తొలివార్త ):** ఏన్కూరు మండలంలో రాయబారం వరకు గోదావరి జలాలు సరఫరాల కొనసాగించి పంటలు ఎండిపోకుండా కాపాడాలి అని ఏన్కూరు మండలంలో కరువు ప్రాంతం జాబితాలో రాష్ట్ర ప్రభుత్వం చేర్చాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ఏనుకూరు మండలం రాయమాదారం తిమ్మారావుపేట రాజలింగాల బురదరాగాపురం లచ్చగూడెం గ్రామాల్లో నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఇరువైపులా సాగు చేసి ఎండిపోతున్న వరి ఇతర పంటలను రైతు సంఘం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ఉపాధ్యక్షులు దుగ్గి కృష్ణ మాట్లాడుతూ గోదావరి జలాలు వైరా రిజర్వాయర్కు నాగార్జునసాగర్ ఎడమ కాలువపై తిమ్మారావుపేట రాయమాదారం మధ్యలో ఉన్న స్కైలాబ్ ఛానల్ ద్వారా సరఫరా చేయటంతో సాగునీరు అందుబాటులో ఉండటంతో రైతులు సాగర్ ఎడమ కాలువ ఇరువైపుల వరి పంట సాగు చేశారు అని మరియు గోదావరి జలాలు విడుదల మూలంగా ఏనుకూరు జిల్లా ఖమ్మం అర్బన్ మండలాల్లో వాగులు వంకలు కింద కూడా పంటలు సాగు అయి ఎండిపోయే దశలో ఉన్నాయి అని అన్నారు. జిల్లా ఇరిగేషన్ అధికారులు గత 20 రోజుల నుంచి గోదావరి జనాలు తిమ్మారావుపేట స్కైలాబ్ ఛానల్ ద్వారా కాకుండా సిరిపురం మేజర్ నుంచి తరలింపు చేయటంతో సాగర్ ఎడమకాల ఇరువైపులతో పాటు ఇతర వాగులు వంకలు కింద పంట చేతికి వచ్చే దశలో నష్టం జరిగే అవకాశం ఏర్పడింది అని అన్నారు. మరో నెల రోజులపాటు గోదావరి జలాలు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాలలో జాబితాలు ఏనుకూరు మండలం లేదని ఏన్కూరు మండలంలో అనేక గ్రామాలలో వర్షాధారంగా పంటలు సాగు అవుతున్న నేపథ్యంలో కరువు మండలాలలో జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఏన్కూరు మండల కార్యదర్శి గుండా సత్యనారాయణ రెడ్డి మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జానీ తాళ్లూరు వెంకటేశ్వరరావు ఈస్రం దుర్గయ్య భూక్య లక్ష్మణ్ దొబ్బగట్ల లక్ష్మీనారాయణ వెంకటమ్మ బోడ పంతు గో రియా తదితరులు రైతులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలలో, విజేతలకు బహుమతులు అందజేసిన

**భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణ**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 17 ( తొలివార్త ):** భద్రాచలం పట్టణంలోని భగవాన్ దాస్ కాలనీ, గోల్డ్ స్మిత్ కాలనీ, సీతారామ్ నగర్, డ్రైవర్స్ కాలనీల శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవ కమిటీ,ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం అమ్మవారి శ్రీ మహాలక్ష్మీ దేవి అలంకారం సందర్భంగా ముగ్గుల పోటీలు కన్నులపండువగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ దొర,ఫారెస్ట్ రేంజ్ అధికారి జశ్వంత్ పాల్గొన్నారు. ఈ పోటీల్లో సుమారు 100 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొని, వివిధ రంగులతో అందమైన ముగ్గులు వేసి తమ ప్రతిభను చాటుకున్నారు. పోటీ ప్రాంగణం రంగురంగుల ముగ్గులతో పండుగ శోభను సంతరించుకుంది. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి వరుసగా మొదటి నుంచి ఎనిమిదో బహుమతి వరకు రాజరాజేశ్వరి, శకుంతల, సౌజన్య, సౌమ్య, హితశ్రీ, త్రివేణి, జ్యోత్స్న, నేహ బహుమతులు, అందుకున్నారు. పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకంగా ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూనెం కృష్ణ మాట్లాడుతూ, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు మహిళల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడంతో పాటు కాలనీవాసుల మధ్య ఐక్యత, ఆత్మీయతను,పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కుంజా ధర్మా, భూక్యా రంగా, వార్డు మెంబర్ సున్నం భూలక్ష్మి, బండారిగూడెం దేవుడమ్మ, బండి రాంప్రసాద్, రామకృష్ణ, హరిబాబు, కుంజా సంతోష్, భూక్యా సాయి కౌశిక్, షేక్ సిరాజ్, ఆశాలత తదితరులు పాల్గొన్నారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# టీడీపీ తొలి జాబితా 7 కార్పొరేషన్లు, 29 మున్సిపాలిటీల అభ్యర్థులు వీరే!

నగర, పురపాలికల్లో బరిలో దిగే అభ్యర్థుల తొలి జాబితాను టీడీపీ ప్రకటించింది. బీసీలు, మహిళలు, యువతకు పెద్దపీట వేస్తూ జాబితా విడుదల చేసింది. నగర, పురపాలికల్లో టీడీపీ తరఫున బరిలో దిగే అభ్యర్థుల తొలి జాబితాను పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. బీసీలు, మహిళలు, యువతకు పెద్దపీట వేస్తూ ఏడు కార్పొరేషన్లు, 29 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో మేయర్, ఛైర్‌పర్సన్ స్థానాలకు 36 మందిని ఖరారు చేశారు. మొత్తం అభ్యర్థుల్లో 22 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందినవారు కాగా, 19 మంది మహిళలకు అవకాశం కల్పించారు. ప్రజామోదం, విద్యార్హతలు, సేవా దృక్పథం, పార్టీ కోసం చేసిన కృషికి ప్రాధాన్యమిస్తూ అభ్యర్థుల ఎంపిక చేపట్టారు. కూటమి పార్టీల మధ్య సీట్ల సర్దుబాటులో భాగంగా 11 కార్పొరేషన్లు, 78 మున్సిపాలిటీల్లో పోటీకి సిద్ధమైన టీడీపీ గెలుపు గుర్రాలతో తొలిజాబితా ప్రకటించింది. 7 కార్పొరేషన్లతో పాటు 26 మున్సిపాలిటీలు, 3 నగర పంచాయతీలకు టీడీపీ అభ్యర్థుల జాబితా విడుదల చేసింది. విశాఖ మేయర్ అభ్యర్థిగా డాక్టర్ ముక్క శ్రావణి, విజయనగరం మేయర్ అభ్యర్థిగా అవనపు భార్గవి, నెల్లూరు మేయర్ అభ్యర్థిగా పోలబోయిన రూప్ కుమార్, తిరుపతి మేయర్ అభ్యర్థిగా మన్నెం శ్రీనివాస ప్రసాద్, చిత్తూరు కార్పొరేషన్‌కు కటారి హేమలత, కడపకు డాక్టర్ నెల్లటూరి సువర్ణ, కర్నూలు మేయర్ అభ్యర్థిగా విజయ ప్రత్యూషను టీడీపీ ఖరారు చేసింది. పార్టీ పట్ల విధేయతతో పనిచేసినవారికి ఎంపికలో ప్రాధాన్యమిచ్చారు. తిరుపతి మేయర్ అభ్యర్థి మన్నెం శ్రీనివాస ప్రసాద్ టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్నారు. విశాఖపట్నం, కర్నూలు మేయర్ అభ్యర్థులు గతంలో కార్పొరేటర్లుగా పనిచేశారు. పురపాలికలు, నగర పంచాయతీల్లో 29 మందితో జాబితా ప్రకటించారు. నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ మున్సిపాలిటీకి అనీషా షేక్, ఆత్మకూరు మున్సిపాలిటీకి డాక్టర్



గోవింద రాజులు, కర్నూలు జిల్లాలోని ఆదోని మున్సిపాలిటీకి నాగమణి పేర్లు ఖరారు చేశారు. కడప జిల్లా బద్వేలు మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా సోమశిల దివ్యతేజ, కమలాపురానికి గొంగలిరెడ్డి స్వప్న, పులివెందులకు తుగుట్ల గీతాకుమారి, జమ్మలమడుగుకు జ్యోతి చాడిపళ్ల, రాజంపేటకు డాక్టర్ దొంతం గాయత్రిని అభ్యర్థులుగా ప్రకటించారు. అన్నమయ్య జిల్లాలో మదనపల్లె మున్సిపాల్టీకి శ్రీరామ్ చిన్న బాబు, రాయచోటికి ఖాదర్ వలి షేక్‌ను ఎంపిక చేసింది. సత్యసాయి జిల్లాలో ధర్మవరం మున్సిపాలిటీ ఛైర్మన్ అభ్యర్థిగా పరిశె సుధాకర్, హిందూపురం పి.ఎస్. మంజునాథ్‌కు పెనుకొండలో త్రివేంద్ర మూర్తికి, అనంతపురం జిల్లా రాయదుర్గంలోటంకశాల హనుమంతుకు, సీటు ఖరారు చేసింది. ప్రకాశం జిల్లా అద్దంకి పురపాలిక అభ్యర్థిగా కాకాని అశోక్, మార్కాపురం మున్సిపాల్టీ ఛైర్మన్ అభ్యర్థిగా వక్కలగడ్డ మల్లికార్జున పేర్లు ప్రకటించింది. పల్నాడు జిల్లాలో దాచేపల్లికి తంగెళ్ల శ్రీనివాసరావు, గురజాలకు నెలవల్లి బొల్లయ్య, మాచర్లకు ఏనుముల సుష్మకు అభ్యర్థిత్వం ఖరారు చేశారు. చిత్తూరు జిల్లాలో కుప్పం మున్సిపాలిటీ ఛైర్మన్ అభ్యర్థిగా ఎస్.రాజ్‌కుమార్, నగరికి నుంచి శ్రీనివాసన్‌ను బరిలో దింపబోతున్నారు. బొబ్బిలికి రాంబార్కి రేణుకా దేవి స్వప్న, ఇచ్ఛాపురానికి ఆసి లీలా రాణి, పలాస కాశీబుగ్గకు వజ్జ గంగాభవాని, పెద్దాపురానికి వత్సవాయి ఎల్.ఎస్.ఎన్. రాజు, రామచంద్రపురానికి మేడిశెట్టి శేషారావు పేర్లను ప్రకటించారు. రేపల్లెకు కె. అపర్ణ, సూళ్లూరుపేటకు పిట్టల సుహాసిని, జగ్గయ్యపేటకు నరేంద్రుల వినీతను ఎంపిక చేశారు. 36 మందిలో 16 స్థానాలు బీసీలకు: అభ్యర్థుల ఎంపికలో సామాజిక వర్గాల వారీగా 36 మందిలో 16 స్థానాలను బీసీలకు ఇచ్చారు. 7 కార్పొరేషన్లలో 4 మేయర్ స్థానాలు బీసీలకు, ఒకటి ఎస్సీకి దక్కాయి. విశాఖపట్నం, విజయనగరం కార్పొరేషన్లలో జనరల్ మహిళలకు రిజర్వు చేసిన స్థానాల్లోనూ బీసీ మహిళలనే ఎంపిక చేశారు. ఆళ్లగడ్డ, రాయచోటిలో మైనారిటీ అభ్యర్థులకు అవకాశం కల్పించారు. మొత్తం జాబితాలో ముగ్గురు ఎస్సీలు, ఒక ఎస్టీ అభ్యర్థి ఉన్నారు. బరిలో ముగ్గురు వైద్యులు: మహిళలకు రిజర్వు చేసిన 17 స్థానాలకు మించి మరో 2 చోట్ల టీడీపీ అవకాశం ఇచ్చింది. మహిళలకు ప్రత్యేకంగా రిజర్వు కాని చిత్తూరు కార్పొరేషన్, బద్వేలు మున్సిపాలిటీల్లోనూ మహిళా అభ్యర్థులను ఖరారు చేసింది. మొత్తం 36 మంది అభ్యర్థుల్లో 19 మంది మహిళలు ఉండగా ఐదుగురు మేయర్ అభ్యర్థులుగా ఉన్నారు. విద్యార్హతల పరంగా 25 మంది డిగ్రీ లేదా అంతకంటే ఉన్నత విద్య చదివినవారు ఉన్నారు. 3 వైద్యులు కూడా బరిలో నిలిచారు. యువతకు ప్రాధాన్యమిస్తూ 45 ఏళ్లలోపు 16 మందిని, 40 ఏళ్లలోపు 10 మందిని ఎంపిక చేశారు. రాజంపేట అభ్యర్థి డాక్టర్ దొంతం గాయత్రి 26 ఏళ్లతో అత్యంత పిన్నవయస్కురాలిగా నిలిచారు. విజయనగరం అభ్యర్థి భార్గవి వయసు 31 ఏళ్లు కాగా విశాఖ అభ్యర్థి డాక్టర్ ముక్క శ్రావణి వయసు 32 ఏళ్లు. మిగిలిన స్థానాలపై టీడీపీలో ఉత్కంఠ కొనసాగుతోంది. గుంటూరు, ఒంగోలు, మచిలీపట్నం కార్పొరేషన్ల మేయర్ అభ్యర్థులను ఇంకా ప్రకటించాల్సి ఉంది. నామినేషన్ల దాఖలుకు గడువు ముగుస్తుండటంతో మిగిలిన స్థానాల్లో జాబితా కోసం ఆశావహులు ఎదురుచూస్తున్నారు.

# మొక్కజొన్న మాటున గంజాయి రెండున్నరేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా సాగు

నెల్లూరు జిల్లాలో పొలం కౌలుకు తీసుకుని రెండున్నరేళ్లుగా మూడో కంటికి తెలియకుండా గంజాయి మొక్కలను పండిస్తున్నారు. డ్రోన్ సాయంతో పోలీసులు గుర్తించి దహనం చేశారు. కౌలుకు తీసుకున్న పొలంలో రెండున్నరేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా సాగు చేస్తున్న గంజాయి పంటను పోలీసులు గుర్తించారు. చుట్టూ మొక్కజొన్న సాగు చేస్తూ, మధ్యలో రెండెకరాలకుపైగా విస్తీర్ణంలో గంజాయి పెంచుతున్న వైనం వెలుగులోకి వచ్చింది. డ్రోన్ సాయంతో పంటను గుర్తించిన పోలీసులు శుక్రవారం దహనం చేశారు. ఈ వ్యవహారంలో ఆరుగురిని అరెస్టు చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. డ్రోన్ సాయంతో గుర్తింపు: దుత్తలూరు పోలీసుస్టేషన్ పరిధిలోని దుత్తలూరు-నందిపాడు మార్గంలో జాతీయ రహదారి 565 సమీపంలోని ఇటుక బట్టీల వద్ద అటవీ ప్రాంతానికి ఆనుకుని ఈ సాగు జరుగుతోంది. ఈ పొలం గ్రామానికి దూరంగా ఉండటంతో ఇన్నాళ్లూ ఈ వ్యవహారం బయటపడలేదు. గంజాయి సాగుపై గుర్తుతెలియని వ్యక్తులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో గురువారం సాయంత్రం డ్రోన్ సాయంతో తనిఖీలు నిర్వహించి గంజాయి మొక్కలను గుర్తించారు. అనంతరం పొలం వద్ద ఉన్న కొందరిని అదుపులోకి తీసుకున్నారు. 1,731 గంజాయి మొక్కలు: రెండున్నరేళ్లుగా సాగుచేసి అమ్ముతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. సుమారు 1,731 గంజాయి మొక్కలను డ్రిప్ విధానంలో నీరు పెడుతున్నట్లు తెలుసుకున్నారు. పంట చేతికొస్తే సుమారు రూ.కోటి ఆదాయం వస్తుందని నిందితులు పేర్కొన్నట్లు పోలీసులు చెప్పారు. శుక్రవారం ఉదయం ఎస్పీ అజిత వేజెండ్ల ఆధ్వర్యంలో గంజాయి మొక్కలకు నిప్పు పెట్టి కాల్చివేశారు. అప్పుల నుంచి బయటపడేందుకు: ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు దుత్తలూరుకు చెందిన ఉప్పలపాటి సుబ్బారెడ్డి కొన్నేళ్ల క్రితం ఇతరుల వద్ద భూమిని కౌలుకు తీసుకున్నారు. తొలుత ఇతర పంటలు సాగు చేసిన అతను, ఆ తర్వాత గంజాయి సాగు ప్రారంభించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. పంట వద్దకు ఎవరూ వెళ్లకుండా ఇద్దరిని కాపలాగా ఉంచినట్లు తెలిసింది. డ్రైవర్‌గా, కాంట్రాక్టర్‌గా, వ్యాపారిగా పనిచేసిన ఉప్పలపాటి సుబ్బారెడ్డి అప్పుల్లో కూరుకుపోవడంతో గంజాయి సాగు, రవాణా వైపు మళ్లినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. అల్లూరి జిల్లా నుంచి గంజాయి విత్తనాలు తీసుకొచ్చి సాగు చేసినట్లు నిందితుడు పోలీసుల విచారణలో ఒప్పుకున్నారు. దీనికి గుంటూరు జిల్లాకు చెందిన పవన్‌రెడ్డి ఆర్థిక సాయం అందించగా, చిత్తూరు జిల్లా పుంగనూరుకు



చెందిన శ్రీకాంత్ గంజాయి కొనుగోలు చేసేందుకు ముందస్తుగా రూ.50 వేలు ఇచ్చినట్లు విచారణలో వెల్లడైంది. ముగ్గురు ఒడిశా వాసులు పరారీ: ఈ వ్యవహారంలో మొత్తం 9 మంది ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వీరిలో ఆరుగురిని అరెస్టు చేయగా, మరో ముగ్గురు పరారీలో ఉన్నారు. పరారీలో ఉన్నవారు ఒడిశా రాష్ట్రానికి చెందినవారని పోలీసులు తెలిపారు. మిగతా ఆరుగురు దుత్తలూరుకు చెందినవారే. గంజాయి సాగు వెనుక ఎవరున్నారనే విషయాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

# అడుగంటుతున్న భూగర్భజలాలు విడిచిపెట్టే ప్రతి బొట్టూ హెచ్చరికే

హైదరాబాద్‌లో ఒక్క రోజు 20% నీటిని పొదుపుతో 30.28 కోట్ల లీటర్ల మిగులుతోందని అధికారులు అంటున్నారు. ఇదే మాదిరి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచిస్తున్నారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా తక్కువగా వర్షపాతం నమోదైంది. దీంతో రాష్ట్రంలోని భూగర్భజలాలు రోజు రోజుకూ అడుగంటుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగర ప్రాంతంలో సుమారు 14.5 లక్షల నల్లా కనెక్షన్లు ఉన్నాయి. వీటి ద్వారా రోజూ 1.30 కోట్ల మందికి 560 ఎంజీడీ నీటిని సరఫరా చేస్తున్నారు. వీటిలో కనీసం 20 శాతం నీటిని ఆదా చేస్తే, 30.28 కోట్ల లీటర్ల నీరు మిగులుతుందని గ్రేటర్ అధికారులు? అంచనా వేశారు. ఇదే నీటిని 15 లక్షల జనాభా ఉన్న నల్గొండ వంటి పెద్ద జిల్లాకు, రోజుకు ఒక వ్యక్తికి 160 లీటర్ల చొప్పున రోజంతా ఇవ్వవచ్చని చెప్పారు.

### ప్రతి ఒక్కరూ ఆచరిస్తే ఎంతో మేలు

కేవలం హైదరాబాద్ లో నీటి పొదుపును అచరిస్తేనే ఇంత మార్పు వస్తే, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరూ దీనిని ఆచరిస్తే ఇంకెంత మార్పు వస్తుందోనని నిపుణులు అంటున్నారు. ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో భూగర్భ జలాలు తగ్గిపోవడం, జలాశయాలు ఎండిపోవడంతో నీటి కొరత ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే బోరుబావులు ఎండిపోవడం ప్రారంభమయ్యాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరి ముందున్న ఏకైక కర్తవ్యం నీటిని ఆదా చేయడమేనని చెబుతున్నారు. రాష్ట్రంలో వర్షాలు లేకపోవడం, అధిక ఉష్ణోగ్రతలు, అధిక వినియోగం కారణంగా భూగర్భ జలాలు రోజురోజుకు అడుగంటిపోతున్నాయి. ఈ సమయంలో నీటిని చాలా జాగ్రత్తగా



వినియోగించుకోవాలని ప్రభుత్వం కోరుతోంది.

### అధిక జనాభా జిల్లాలలో ఆందోళనకర పరిస్థితులు

రాష్ట్రంలోని 271 మండలాల్లో భూగర్భ జలమట్టం ప్రమాదకర స్థాయికి పడిపోయిందని భూగర్భ జలవనరుల శాఖ నివేదికలు పేర్కొంటున్నాయి. వీటిలో 117 మండలాల్లో పరిస్థితి తీవ్రంగా ఉందని చెబుతున్నాయి. ముఖ్యంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజీగిరి, మహబూబ్‌నగర్, భద్రాద్రి-కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, మంచిర్యాల, ఆదిలాబాద్, హనుమకొండ, యాదాద్రి-భువనగిరి, వికారాబాద్, నారాయణపేట, ఖమ్మం, సంగారెడ్డి, సూర్యాపేట, జోగులాంబ-గద్వాల, మహబూబాబాద్, మెదక్, వరంగల్, నిర్మల్, కామారెడ్డి, తదితర జిల్లాల్లోని 271 మండలాల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. "భూగర్భ జలాలు అడుగంటిపోవడం వల్ల సాగు, తాగునీటి సమస్యలు మొదలయ్యాయి. వచ్చే వర్షాకాలం వరకు ఈ నీటి కొరత తప్పదు. ప్రతిఒక్కరూ నీటిని పొదుపుగా వాడాలన్న సీఎం రేవంత్ రెడ్డి సూచనలను పాటిద్దాం. చిన్న చిన్న ఆలోచనలతో మనం నీటి వృథాను నివారించవచ్చు. ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ప్రభుత్వం కూడా అవగాహన కార్యక్రమాలను చేపడుతోంది" - కె.రామకృష్ణ రావు, ఎల్‌నినో రాష్ట్ర నోడల్ అధికారి, ప్రభుత్వ సలహాదారు

### మనసు పెడితే మార్గాలెన్నో

ఇళ్లలో రోజువారీ నీటి వినియోగ విధానాన్ని ప్రత్యేకంగా పరిశీలించాలి. వీటిని అనుసరించి ఎంత ఆదా చేయగలమో ఆలోచిస్తే, పొదుపు దానంతట అదే మొదలవుతుంది. వంటసామాగ్రిని శుభ్రపరిచే పద్ధతి, నల్లా లీకేజీలు, వాషింగ్ మెషీన్, షవర్లు, వాష్‌బేసిన్‌ల వద్ద నీటి వినియోగం వంటి విషయాలను గమనించాలి. మొక్కలకు పైపుల ద్వారా నీటిని సరఫరా చేస్తే ఎక్కువ మొత్తంలో నీరు వృథా అవుతుంది. దీనికి బదులుగా మొక్కలు, చెట్ల వేర్లకు నేరుగా నీటిని అందించే చర్య అత్యంత ప్రయోజనకరంగా ఉంటుంది. వాహనాలను కడగడం, నేలను శుభ్రపరచడం వంటి పనుల్లో అవసరమైన దానికంటే ఎక్కువ నీటిని వృథా అవుతుంది. దుస్తులు ఉతికే సందర్భంలో నీటిని నేరుగా పైపుల ద్వారా కాకుండా బకెట్ల ద్వారా ఉపయోగించడం మంచిది. ప్రతి ఇంట్లో ఒక ఇంకుడు గుంతను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. అపార్ట్‌మెంట్లు , గేటెడ్ కమ్యూనిటీలు తమ పరిధిలో వినియోగించే నీటిని వాటిలోనే ఇంకేలా చర్యలు తీసుకోవాలి. తాగునీటి ఫిల్టర్లు ఒక లీటరు స్వచ్ఛమైన నీటి కోసం రెండున్నర లీటర్ల నీటిని శుద్ధి చేస్తాయి. అంటే ఒకటిన్నర లీటర్ల నీరు వృథా అవుతుంది. ఆర్వో ఫిల్టర్ కేంద్రాలు, బల్క్‌గా నీటిని శుద్ధి చేసే కేంద్రాల్లో నీటి పొదుపును పాటించాలి. శుద్ధి చేసిన తర్వాత విడుదలయ్యే నీటిని ఇంకుడు గుంతల్లోనే సక్రమంగా ఇంకేలా చర్యలు తీసుకోవాలి.

# దసరాకు ఊరెళ్లే వారికి ఆర్టీసీ షాక్ ప్రత్యేక బస్సుల్లో 50 శాతం అదనపు ఛార్జీలు

బతుకమ్మ, దసరా పండగల రద్దీని ఆర్టీసీ ప్రత్యేక ఆదాయ అవకాశంగా మలుచుకుంటోంది. హైదరాబాద్ నగరంలో తక్కువ దూరాల్లో తిరిగే సిటీ బస్సులను సైతం సుదూర ప్రాంతాలకు మళ్లించి స్పెషల్ సర్వీసులను నడుపుతోంది. రెగ్యులర్ సర్వీసులను స్పెషల్ సర్వీసులుగా మార్చి సాధారణ ఛార్జీల కంటే 50 శాతం అదనంగా వసూలు చేస్తుండటంతో ప్రయాణికులపై భారం పడుతోంది. ఇలా ఉండగా మరోవైపు పండుగల రద్దీతో రెగ్యులర్ బస్సులతోపాటు ప్రత్యేక సర్వీసులకు భారీ గిరాకీ ఉంది. హైదరాబాద్ నుంచి వరంగల్, సూర్యాపేట, మిర్యాలగూడ, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, నారాయణఖేడ్, సత్తుపల్లి, ఆదిలాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లే బస్టాండ్‌లు రద్దీగా మారాయి. ఆదివారం సద్దుల బత్తుకమ్మ పండగ ఉండటంతో హైదరాబాద్, ఇతర నగరాలు, పట్టణాల నుంచి గ్రామీణ ప్రాంతాలకు శుక్రవారం ప్రయాణీకులు పయనం అయ్యారు.

### అదనంగా 50 శాతం ఛార్జీలతో ప్రత్యేక బస్సులు

హైదరాబాద్‌లో తక్కువ దూరాలు తిరిగేందుకు అనువుగా ఉండే మెట్రో డీలక్స్ బస్సులకు సైతం పండగ ప్రత్యేక సర్వీసులుగా వినియోగిస్తున్నారు. 50 శాతం అదనపు ఛార్జీలతో జేబీఎస్ నుంచి మంచిర్యాల, గోదావరిఖని వంటి ప్రాంతాలకు ఇలాంటి బస్సులను నడుపుతున్నారు. జేబీఎస్-మంచిర్యాలకు 91266 నంబరుతో ప్రత్యేక సర్వీసుగా నడిపారు. హైదరాబాద్ నుంచి గోదావరిఖనికి 91287, 91255 నంబర్లతో మెట్రో డీలక్స్ బస్సులను నడిపారు.

### కరీంనగర్‌కి భారీ డిమాండ్

జేబీఎస్ నుంచి మంచిర్యాలకు శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు 31 బస్సులు వెళ్లగా అందులో 26 సర్వీసుల్లో 50 శాతం అదనపు ఛార్జీలున్నాయి. అక్టోబరు 17న ఉన్న మొత్తం 56 సర్వీసుల్లో 37 ప్రత్యేక సర్వీసులే నడుపుతున్నారు. అంటే మొత్తం సర్వీసుల్లో సగానికిపైగా బస్సుల్లో ప్రయాణికులు అధిక ఛార్జీలతో సొంతూళ్లకు చేరాల్సిన పరిస్థితి నెలకొంది. హైదరాబాద్ నుంచి కరీంనగర్‌కు రద్దీ భారీగా ఉంది. సాధారణ బస్సులతో పాటు ప్రత్యేక సర్వీసుల్లోనూ 80 శాతానికిపైగా రిజర్వేషన్ చేసుకున్నారు. హైదరాబాద్ నుంచి సత్తుపల్లికి శుక్రవారం



సాయంత్రం నుంచి రాత్రివరకు నడిచిన 30 బస్సుల్లో 20 ప్రత్యేక సర్వీసులే ఉన్నాయి. 17న మొత్తం 38 సర్వీసులు నడపాలని నిర్ణయించగా అందులో 24 ప్రత్యేక బస్సులే ఉన్నాయి. హైదరాబాద్ నుంచి ఖమ్మం మార్గంలోనూ ప్రయాణికుల రద్దీ ఎక్కువుంది. శుక్రవారం సాయంత్రం నుంచి రాత్రివరకు 44 బస్సులు నడిస్తే వాటిలో 24 ప్రత్యేక సర్వీసులే. 17న నడిపే 134 బస్సుల్లో 55 ప్రత్యేక సర్వీసులున్నాయి. వరంగల్ మార్గంలో రద్దీ అధికంగా ఉంది.

# పులివెందులలో నామినేషన్ వేసిన వైఎస్ ప్రమీల

### పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి వైఎస్ ప్రమీల నామినేషన్

### వైసీపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ సీఎం జగన్ చిన్నమ్మ

### టీడీపీ కూటమి తరఫున తుగుట్ల గీతా కుమారి పోటీ

పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియ నిన్న ఉత్సాహంగా ప్రారంభమైంది. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి వైసీపీ అభ్యర్థిగా వైఎస్ ప్రమీల తన నామినేషన్ దాఖలు చేశారు. ఈమె వైసీపీ అధినేత జగన్ కు చిన్నమ్మ, మాజీ మున్సిపల్ వైస్-చైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డికి భార్య. పులివెందుల మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో ఆమె తన పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. ఆమెతో పాటు తొలిరోజు వివిధ వార్డులకు పలువురు వైసీపీ అభ్యర్థులు కూడా నామినేషన్లు



వేశారు. వైఎస్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న పులివెందులలో ఈ ఎన్నికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఈసారి చైర్‌పర్సన్ పదవిని మహిళా (జనరల్) కేటగిరీకి రిజర్వ్ చేశారు. ప్రమీల గతంలో కూడా పులివెందుల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పనిచేశారు. ఆమెపై టీడీపీ కూటమి అభ్యర్థిగా తుగుట్ల గీతా కుమారి పోటీ చేస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. అభ్యర్థితో పాటు ఇద్దరిని మాత్రమే లోపలికి అనుమతించారు. దీంతో కార్యాలయం వెలుపల పెద్ద సంఖ్యలో గుమిగూడిన వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సందడి వాతావరణం కనిపించింది.

# బెజవాడలో దసరా సందడి.. మహాలక్ష్మి అలంకారంలో కనకదుర్గ

### ఇంద్రకీలాద్రికి భారీగా తరలివస్తున్న భక్తులు

### అమ్మవారి దర్శనానికి సుమారు మూడు గంటల సమయం

### ఈ సాయంత్రం దుర్గమ్మను దర్శించుకోనున్న మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్



విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడో రోజైన శనివారం కనకదుర్గమ్మ వారు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఇంద్రకీలాద్రి జనసంద్రమైంది. తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తడంతో ఆలయ పరిసరాలు, క్యూలైన్లన్నీ కిక్కిరిసిపోయాయి. ప్రస్తుతం అమ్మవారి దర్శనానికి సుమారు మూడు గంటల సమయం పడుతోంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులకు తాగునీరు సహా ఇతర కనీస సౌకర్యాలను కల్పిస్తున్నారు. ఈ సాయంత్రం మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ ఇంద్రకీలాద్రిని సందర్శించనున్నారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొంటారు. ఆ తర్వాత పున్నమి ఘాట్‌లో నిర్వహించనున్న 'విజయవాడ ఉత్సవ్ 2.0' కార్యక్రమంలో ఆయన హాజరుకానున్నారు. దసరా ఉత్సవాల వేళ ఇంద్రకీలాద్రి పరిసరాల్లో ఆధ్యాత్మికతతో కూడిన పండుగ వాతావరణం సంతరించుకుంది.

# మిథున్ రెడ్డి కాన్వాయ్‌లో రౌడీషీటర్లు ఉన్నారు: పుంగనూరు ఘటనపై డీఐజీ సంచలన వ్యాఖ్యలు

### పుంగనూరులో మిథున్ రెడ్డి కాన్వాయ్‌పై దాడి

### నామినేషన్ కేంద్రం గేట్లను ఢీకొని లోపలకు వచ్చారన్న డీఐజీ

### 13 మంది టీడీపీ కార్యకర్తలు గాయపడ్డారని వెల్లడి



స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల తొలిరోజే పుంగనూరులో చెలరేగిన హింసకు సంబంధించి కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ కీలక విషయాలు వెల్లడించారు. రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్‌లోని వాహనాల్లో పలువురు రౌడీషీటర్లు ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. పుంగనూరు, రాయచోటిలో మీడియాతో మాట్లాడిన డీఐజీ, ఘటన వివరాలను తెలిపారు. "ఉదయం 9 గంటలకు ఎంపీ కాన్వాయ్ వచ్చింది. టీడీపీ కార్యకర్తలు వారిని అడ్డుకునే ప్రయత్నం చేశారు. పోలీసుల హెచ్చరికలను సైతం పట్టించుకోకుండా నామినేషన్ కేంద్రం గేట్లను ఢీకొట్టి బలవంతంగా లోపలికి ప్రవేశించారు. ఈ క్రమంలోనే రాళ్ల దాడి, ఘర్షణలు జరిగాయి" అని వివరించారు. పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు డీఎస్పీ ప్రసాద్ గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరపాల్సి వచ్చిందని పేర్కొన్నారు. కాన్వాయ్‌లోని వాహనాల్లో ఉన్న కె. సాయికుమార్ రెడ్డి, కె. జస్వంత్, షేక్ ఇస్మాయిల్, పుట్ట వంశీకృష్ణ వంటి రౌడీషీటర్లు మారణాయుధాలతో దాడి చేశారని డీఐజీ తెలిపారు. రాళ్లదాడి, ఘర్షణలు జరగడంతో పోలీసులు ప్రయత్నించినా పరిస్థితి అదుపులోకి రాలేదు. దీంతో డీఎస్పీ ప్రసాద్ గాల్లోకి మూడు రౌండ్లు కాల్పులు చేశారు. ఎస్పీ ధీరజ్ మిథున్ రెడ్డిని వాహనంలో ఎక్కించుకుని సురక్షితంగా పుంగనూరు పట్టణం దాటించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో కారు ఢీకొట్టడంతో కిందపడి గాయపడిన సొహైల్ బాషా, మధు రాయల్, పెద్ద మోహన్ నాయుడు, డీఎస్పీ ప్రసాద్ తదితరుల ఫిర్యాదుతో మూడు కేసులు నమోదు చేశామని తెలిపారు. మొత్తం 13 మంది తెదేపా కార్యకర్తలు గాయపడ్డారని వెల్లడించారు.

# అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తాం: పొన్నం ప్రభాకర్

### రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల బకాయిలు త్వరలో చెల్లిస్తామని మంత్రి పొన్నం హామీ

### అవసరమైతే ఆర్టీసీ భూములు అమ్మి అయినా చెల్లింపులు పూర్తి చేస్తామని వెల్లడి

### సీసీఎస్ బకాయిల పరిష్కారానికి కూడా ప్రభుత్వం కృషి చేస్తోందని వెల్లడి



తెలంగాణ ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక భరోసా ఇచ్చారు. వారి పెండింగ్ బకాయిలను వీలైనంత త్వరగా చెల్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ చెల్లింపుల కోసం అవసరమైతే విలువైన ఆర్టీసీ భూములను విక్రయించేందుకైనా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఆర్టీసీ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో గెలుపొందిన యునైటెడ్ ఫ్రంట్ నేతలతో పొన్నం ప్రభాకర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించిన ఆయన... రిటైర్డ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న బకాయిల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ (సీసీఎస్) బకాయిలతో పాటు, ఆర్టీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇతర పెండింగ్ సమస్యలను కూడా పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని పొన్నం ప్రభాకర్ వివరించారు. దీర్ఘకాలంగా పేరుకుపోయిన రిటైర్మెంట్ ప్రయోజనాలను చెల్లించడానికి భూముల అమ్మకం వంటి ప్రత్యామ్నాయ మార్గాలను కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆయన సూచనప్రాయంగా తెలిపారు. సుమారు 17,000 మంది రిటైర్డ్ ఉద్యోగులకు రూ.980 కోట్ల వరకు బకాయిలు ఉన్నట్లు గతంలో సంఘాలు వెల్లడించిన నేపథ్యంలో మంత్రి ప్రకటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

# ఏపీలో దంచికొడుతున్న వానలు.. తిరుపతి విమానాశ్రయం జలమయం.. కూలిన గోడలు

### తెలుగు రాష్ట్రాల్లో అక్టోబర్ 22 వరకు విస్తారంగా వర్షాలు

### తెలంగాణలోని పలు జిల్లాలకు హెచ్చరిక జారీ

### భారీ వర్షానికి తిరుపతి విమానాశ్రయం జలమయం, కూలిన గోడలు

### ఈశాన్య రుతుపవనాలు, ఉపరితల ఆవర్తనంతో కురుస్తున్న వానలు

### నెల చివరిలో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అక్టోబర్ 22 వరకు విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ప్రకటించింది. ఈశాన్య రుతుపవనాల ప్రభావంతో దక్షిణాది రాష్ట్రాల్లో వర్షాలు కొనసాగుతాయని తెలిపింది. తెలంగాణలోని పలు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేయగా, శుక్రవారం కురిసిన కుండపోత వానకు తిరుపతి విమానాశ్రయం జలమయమైంది. హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకారం, శనివారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ సహా పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడనున్నాయి. ఈ సమయంలో గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. రానున్న రోజుల్లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలకు కూడా ఎల్లో అలెర్ట్ వర్తిస్తుందని తెలిపింది. మరోవైపు, ఆంధ్రప్రదేశ్‌లోనూ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. శుక్రవారం మధ్యాహ్నం కురిసిన భారీ వర్షానికి తిరుపతి (రేణిగుంట) విమానాశ్రయం నీట మునిగింది. కొత్త, పాత టెర్మినల్ల వద్ద ఉన్న గోడలు కూలిపోవడంతో వర్షపు నీరు రన్‌వే వైపు చేరింది. ప్రతికూల వాతావరణం కారణంగా విజయవాడ నుంచి తిరుపతి రావాల్సిన విమానాన్ని చెన్నైకి మళ్లించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దక్షిణ కోస్తాంధ్రపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం, ఈశాన్య రుతుపవనాల ప్రభావంతోనే ఈ వర్షాలు కురుస్తున్నాయని వాతావరణ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ నెల చివరి వారంలో బంగాళాఖాతం, అరేబియా సముద్రంలో వేర్వేరు అల్పపీడనాలు ఏర్పడే అవకాశం ఉందని, వాటిలో ఒకటి తుపానుగా బలపడొచ్చని అంచనా వేస్తున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

# ‘స్టార్‌లింక్’తో పోటీకి మేం సిద్ధమే

**కానీ ఎవరైనా చట్టాలకు లోబడే పనిచేయాల్సిందే**

**రిలయన్స్ రియాక్షన్**

**స్టార్‌లింక్‌ను భారత్‌లోకి రాకుండా అడ్డుకుంటున్నారంటూ ఎలాన్ మస్క్ చేసిన ఆరోపణలపై రిలయన్స్ స్పందించింది శాటిలైట్ కమ్యూనికేషన్స్ రంగంలోకి వచ్చే దేశీయ, విదేశీ సంస్థలన్నింటినీ స్వాగతిస్తున్నట్లు తెలిపింది.**





భారత్‌లోకి స్టార్ లింక్ సేవల ఎంట్రీపై చర్చలు జరుగుతున్న వేళ, ప్రముఖ టెలికాం సంస్థ రిలయన్స్ సంస్థ స్పందించింది. భారత శాటిలైట్ కమ్యూనికేషన్స్ రంగంలోకి ఎలాన్ మస్క్‌కు చెందిన స్టార్‌లింక్ సహా ఏ సంస్థ వచ్చినా స్వాగతిస్తామని స్పష్టం చేసింది. అయితే, ఆ రంగంలో పోటీ పడే ప్రతి సంస్థ భారత చట్టాలు, నిబంధనలు, విధానాలకు కట్టుబడి పనిచేయాల్సిందేనని తేల్చిచెప్పింది. స్టార్‌లింక్ భారత్‌లోకి రాకుండా ముకేశ్ అంబానీ అడ్డుకుంటున్నారంటూ మస్క్ ఆరోపించిన నేపథ్యంలో రిలయన్స్ తాజాగా ప్రకటన చేసింది.భారత్‌లో పెట్టుబడులు పెట్టే దేశీయ, విదేశీ సంస్థలన్నింటికీ ప్రభుత్వం ఒకే విధమైన ప్రక్రియను అమలు చేస్తోందని రిలయన్స్ తెలిపింది. ప్రభుత్వ విధానాలు, చట్టాలకు అనుగుణంగానే ప్రతి సంస్థకు అనుమతులు లభిస్తాయని పేర్కొంది. తమ సంస్థకు చెందిన జియో శాటిలైట్ ఇంటర్నెట్ సేవలకు ఇప్పటి వరకు ఇంకా ప్రభుత్వ అనుమతులు రాలేదని గుర్తుచేసింది. ఆ విషయాన్ని ప్రస్తావిస్తూ, శాటిలైట్ కమ్యూనికేషన్స్ రంగంలోకి వచ్చే ప్రతి సంస్థకు ఒకే నిబంధనలు వర్తిస్తాయని స్పష్టం చేసింది.పోటీ అంటే తాము ఎప్పుడూ భయపడలేదని, త్ల సిద్ధమని రిలయన్స్ పేర్కొంది. వినియోగదారులకు ఎవరు మెరుగైన సేవలు అందిస్తున్నారో తెలుసుకోవడానికి పోటీనే సరైన పరీక్ష అని అభిప్రాయపడింది. భారత ప్రజలకు మేలు చేసే పెట్టుబడులు, కొత్త ఆవిష్కరణలను దేశం ఎప్పుడూ స్వాగతిస్తోందని తెలిపింది. అటువంటి వాతావరణంలోనే రిలయన్స్ కూడా అభివృద్ధి చెందిందని వివరించింది. 2016లో జియో టెలికాం రంగంలోకి అడుగుపెట్టినప్పుడు అప్పటికే అనేక సంస్థలు పోటీలో ఉన్నాయని గుర్తుచేసింది.ఒక్క వినియోగదారుడు కూడా లేని సంస్థగా మార్కెట్లోకి వచ్చిన జియో, పదేళ్లలో 53 కోట్ల మందికి పైగా వినియోగదారుల నమ్మకాన్ని సంపాదించిందని రిలయన్స్ తెలిపింది. అందుబాటు ధరల్లో ఇంటర్నెట్ సేవలు అందించడంతోపాటు, ప్రపంచస్థాయి డిజిటల్ మౌలిక సదుపాయాలను భారత ప్రజలకు చేరువ చేశామని పేర్కొంది. శాటిలైట్ కమ్యూనికేషన్స్ రంగంలో స్టార్‌లింక్‌తో సహా ఇతర సంస్థలు పోటీకి రావడాన్ని స్వాగతిస్తున్నామని మరోసారి స్పష్టం చేసింది. అయితే జియో అయినా, విదేశీ సంస్థ అయినా భారత ప్రజలకు సేవలు అందించేటప్పుడు దేశ చట్టాలు, విధానాలను తప్పనిసరిగా పాటించాలని వెల్లడించింది.స్టార్‌లింక్ భారత్‌లో వాణిజ్య సేవలను ప్రారంభించేందుకు ఎదుర్కొంటున్న అడ్డంకుల వెనుక ప్రయోజనాలు ఆశించే వర్గాలు ఉన్నాయంటూ స్పేస్‌ఎక్స్ అధినేత ఇటీవల ఎలాన్ మస్క్ ఆరోపించారు. ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్‌ను లక్ష్యంగా చేసుకుని సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టులు పెట్టారు. భారత్‌లో అంబానీకి చెందిన సంస్థలు అందిస్తున్న తక్కువ ధరల ఇంటర్నెట్ సేవలతో స్టార్‌లింక్ పోటీ పడలేదని కొందరు చెబుతున్నారని, అదే సమయంలో స్టార్‌లింక్ వస్తే తీవ్ర పోటీ ఏర్పడుతుందని వాదిస్తున్నారని మస్క్ పేర్కొన్నారు. ఈ రెండు వాదనల మధ్య వైరుధ్యం ఉందని విమర్శించారు.శాటిలైట్ ఇంటర్నెట్ సేవల్లో పోటీ పెరిగితే భారత వినియోగదారులకు మరిన్ని ఎంపికలు అందుబాటులోకి వస్తాయని మస్క్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రస్తుతం మార్కెట్లో ఉన్న సంస్థల లాభాలు తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, వాటి వ్యాపారాలు పూర్తిగా దెబ్బతింటాయని చెప్పలేమని పేర్కొన్నారు. గతంలోనూ భారత టెలికాం రంగంలో గుత్తాధిపత్య ధోరణులు ఉన్నాయంటూ మస్క్ విమర్శలు చేశారు. స్టార్‌లింక్ సేవలకు అనుమతుల విషయంలోనూ ప్రశ్నలు లేవనెత్తారు. ఈ నేపథ్యంలో రిలయన్స్ తాజా ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. మరోవైపు, శాటిలైట్ కమ్యూనికేషన్స్ రంగంలో ఏ ఒక్క సంస్థ గుత్తాధిపత్యానికి అవకాశం లేదని ఇటీవల కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేశారు. వాణిజ్య సేవలకు అవసరమైన తుది అనుమతుల కోసం మూడు సంస్థల దరఖాస్తులు ప్రక్రియలో ఉన్నాయని తెలిపారు. శాటిలైట్ కమ్యూనికేషన్ సేవలకు సంబంధించిన ధరల విధానంపై కూడా ప్రభుత్వం తుది నిర్ణయానికి దగ్గరగా ఉందని పేర్కొన్నారు. స్టార్‌లింక్‌తో సహా అనుమతులు పొందిన సంస్థలు వాణిజ్య సేవలను ప్రారంభించే ముందు భద్రతాపరమైన నిబంధనలను తప్పనిసరిగా పూర్తి చేయాలని చెప్పారు.

# చైనా తర్వాత అతిపెద్ద 5జీ బేస్ మనదే

**డేటా ట్రాఫిక్‌లో 60 శాతం వాటా జియోదే**

**మెగా వేళ ఆకాశ్ అంబానీ**

**దేశ వైర్‌లెస్ డేటా ట్రాఫిక్‌లో జియో వాటా 60 శాతానికి పైగా కలిగి ఉందని ఆకాశ్ అంబానీ తెలిపారు**

**చైనా తర్వాత అతిపెద్ద 5జి బేస్ భారత్‌దే అని చెప్పారు**



దేశ వైర్‌లెస్ డేటా ట్రాఫిక్‌లో జియో వాటా 60 శాతానికి పైగా కలిగి ఉందని జియో ప్లాట్‌ఫారమ్స్ మేనేజింగ్ డైరెక్టర్ ఆకాశ్ అంబానీ తెలిపారు. చైనా తర్వాత అతిపెద్ద 5జి బేస్ భారత్‌దే అని చెప్పారు. జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ ఐపీఓ ప్రారంభం కానున్న వేళ కంపెనీ భవిష్యత్ ప్రణాళికలను ఆయన వివరించారు. 2031 ఆర్థిక సంవత్సరం నాటికి భారత్‌లో 1.4 ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థ ఏర్పడుతుందని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. తాము అందులో భారీ మార్కెట్ వాటాను తీసుకుంటామని స్పష్టం చేశారు.2016లో జియో టెలికాం మార్కెట్లోకి ప్రవేశించిన సమయంలో సగటు డౌన్‌లోడ్ వేగం కేవలం 2.5 వీఎజూం ఉండగా, ప్రస్తుతం అది దాదాపు 68 వీఎజూంకి పెరిగిందని ఆకాశ్ అంబానీ పేర్కొన్నారు. జియో 5జి సగటు డౌన్‌లోడ్ వేగం 198.9 వీఎజూంగా ఉందని, ఇది పోటీదారుల కంటే రెట్టింపు అని తెలిపారు. 6జి నెట్‌వర్క్‌ను 2030 దశాబ్దంలో అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఆకాశ్ అంబానీ స్పష్టం చేశారు. ప్రస్తుతం టెలికాం పరిశ్రమలో సగటున 1 డేటా ధర రూ.7.5 గా ఉంటే, జియో మాత్రం కేవలం రూ.4.9 కే అందిస్తోందని ఆయన చెప్పారు. అదే సమయంలో జియో కస్టమర్లు సగటున నెలకు 43.7 డేటాను ఉపయోగిస్తున్నారని తెలిపారు.జియోకు 2026 జూన్ 30 నాటికి 53.3 కోట్ల మంది కస్టమర్లు ఉన్నారని ఆకాశ్ అంబానీ పేర్కొన్నారు. అందులో 28.5 కోట్ల మంది 5జీ యూజర్లేనని చెప్పారు. అయితే, చైనా తర్వాత ఈ స్థాయిలో కస్టమర్ బేస్ కలిగిన అతిపెద్ద కంపెనీ జియోనేనని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికానికి నెలవారీ సగటు డేటా వినియోగం 43.7జీబీకి చేరిందని, జియోకు ప్రస్తుతం 3,60,537 టవర్లు ఉన్నాయని చెప్పారు. అలాగే, 26,800 వీఎఓ స్పెక్ట్రమ్ కలిగి ఉందని పేర్కొన్నారు. 2025-26 నాటికి 2.8 కోట్ల హోమ్ బ్రాండ్ కస్టమర్లను జియో కలిగి ఉందని వివరించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.76,225 కోట్లుగా ఉందని పేర్కొన్నారు. 2024-26 ఆర్థిక సంవత్సరాల మధ్య 17.8 శాతం వార్షిక వృద్ధి రేటు నమోదైందని చెప్పారు.జియో ప్లాట్‌ఫామ్ అనేది కేవలం మొబైల్ క్యారియర్ మాత్రమే కాదని ఆకాశ్ అంబానీ పేర్కొన్నారు. సొంతంగా అభివృద్ధి చేసిన నెట్‌వర్క్ సాఫ్ట్‌వేర్, ఎక్విప్‌మెంట్‌ను సైతం ఇతర దేశాల ఆపరేటర్లకు విక్రయిస్తామని స్పష్టం చేశారు. వినియోగదారులకు తక్కువ ధరకే మొబైల్ డేటాను అందించడం వల్ల ఆన్‌లైన్ వినియోగం పెరిగిందని తెలిపారు. అలాగే, డిజిటల్ పేమెంట్స్ ఇతర ఇంటర్నెట్ సర్వీసులు కూడా వేగం పుంజుకున్నాయని చెప్పారు. రానున్న రోజుల్లో భారత్‌ను అతిపెద్ద డిజిటల్ సొసైటీగా మార్చడమే జియో లక్ష్యమని తెలిపారు.కాగా, రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన డిజిటల్, టెలికాం విభాగం జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ తొలి పబ్లిక్ ఆఫర్ ఈనెల 21న ప్రారంభమై, 23న ముగియనుంది. యాంకర్ ఇన్వెస్టర్ల బిడ్డింగ్ ఈ నెల 19న జరగనుంది. ఐపీఓలో భాగంగా ఒక్కోటి రూ.10 ముఖ విలువ కలిగిన 27 కోట్ల వరకు తాజా షేర్లను జియో జారీ చేయనుంది. ఈ ఐపీఓ ద్వారా దాదాపు రూ.30,213 కోట్లను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది భారతదేశంలోనే అతిపెద్ద ఐపీఓగా నిలవనుంది. ప్రస్తుతం రిలయన్స్ ఇండస్ట్రీస్ వద్ద జియో ప్లాట్‌ఫారమ్స్‌లో 66.43 శాతం వాటా ఉంది.

# వ్యాపారులకు ఊరట- యూపీఐ లావాదేవీలపై కొత్త ఛార్జీల అమలు వాయిదా

**దీపావళి తర్వాతే వీణ= వసూల్!**

**రూ.2వేలు దాటిన యూపీఐ లావాదేవీలపై 0.4 శాతం ఛార్జీల అమలును వాయిదా వేసినట్లు ఎన్‌పీసీఐ వెల్లడించింది**

**దీపావళి తర్వాత ఈ కొత్త ఛార్జీలు అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది**




యూపీఐ వినియోగదారులకు గుడ్ న్యూస్. రూ.2వేలు పైబడిన యూపీఐ చెల్లింపులపై విధించాలనుకున్న 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేటు (ఎండీఆర్) అమలును వాయిదా వేస్తున్నట్లు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ప్రకటించింది. దీని అమలుకు సంబంధించిన కొత్త తేదీని దీపావళి తర్వాత నిర్ణయిస్తామని ఎన్‌పీసీఐ మంగళవారం ప్రకటించింది. పండుగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ఈ అక్టోబర్ 13న జరిగిన ‘యూపీఐ అండ్ సర్వీసెస్ స్టీరింగ్ కమిటీ’ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.వాస్తవానికి ఈ కొత్త యూపీఐ ఎండీఆర్ విధానం అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రావాల్సి ఉంది. అయితే ప్రస్తుతం దసరా, దీపావళి పండుగల సీజన్ కావడంతో మార్కెట్లో భారీ స్థాయిలో కొనుగోళ్లు జరుగుతుంటాయి. ఈ సమయంలో అదనపు ఛార్జీలు విధిస్తే వ్యాపారులపై భారం పడడంతోపాటు, వినియోగదారుల సెంటిమెంట్‌పైనా ప్రభావం పడుతుందని వ్యాపార సంఘాలు, ఫిన్‌టెక్, పేమెంట్ కంపెనీలు ఎన్‌పీసీఐకు విజ్ఞప్తి చేశాయి. ఈ నేపథ్యంలోనే వ్యాపారులకు ఊరట కలిగిస్తూ, దీపావళి ముగిసే వరకు ఈ ఎండీఆర్ ఛార్జీల అమలును వాయిదా వేస్తూ ఎన్‌పీసీఐ నిర్ణయం తీసుకుంది.వాస్తవానికి సాధారణ వినియోగదారులకు యూపీఐ లావాదేవీలు పూర్తిగా ఉచితం. వీరిపై ఎలాంటి ఎండీఆర్ ఛార్జీలు పడవు. సింపుల్‌గా చెప్పాలంటే, మీకు మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు మధ్య జరిగే యూపీఐ లావాదేవీల(గ్రా2గ్రా)పై ఎలాంటి ఛార్జీలు ఉండవు. అవి కేవలం వ్యాపారులకు (పర్సన్ టు మర్చెంట్-గ్రా2వీ) మాత్రమే వర్తిస్తుంది. ఇక్కడ గుర్తించుకోవాల్సిన అంశం ఏమిటంటే, వ్యాపారులు ఈ ఛార్జీలను కస్టమర్ల నుంచి వసూలు చేయకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది.రూ.2వేల లోపు యూపీఐ లావాదేవీలు జరిగితే, ఎలాంటి ఎండీఆర్ ఛార్జీలు విధించరు. అంటే ఇది పూర్తిగా ఉచితం. ఒకవేళ ఈ యూపీఐ లావాదేవీల విలువ రూ.2వేలు దాటితే, 0.4 శాతం ఎండీఆర్ విధిస్తారు. సింపుల్‌గా చెప్పాలంటే రూ.2వేలకు 0.4 శాతం ఎండీఆర్ అంటే రూ.8 కట్టాల్సి వస్తుంది. ఒక వేళ రూ.75వేలు లేదా అంతకంటే ఎక్కువ విలువైన యూపీఐ లావాదేవీలు జరిగితే గరిష్ఠంగా రూ.300 మాత్రమే ఛార్జీగా వసూలు చేస్తారు. ఇక్కడ చిన్నవ్యాపారులకు ఊరట కలిగించే అంశం ఒకటుంది. అదేమంటే నెలకు రూ.1 లక్షలోపు యూపీఐ క్యూఆర్ కోడ్ ద్వారా పేమెంట్లు పొందే చిన్న వ్యాపారులకు (గ్రా2వీ) ఎలాంటి ఎండీఆర్ ఛార్జీలు ఉండవు.వ్యవసాయ ఉత్పత్తులు, బీమా, టెలికాం సేవలు, రైల్వేలు, ఇంధనం (పెట్రోల్/డీజిల్) వంటి కొన్ని నిత్యావసర, ప్రభుత్వ సేవల రంగాల్లో రూ.2వేలు దాటిన లావాదేవీలపై 0.4 శాతానికి బదులుగా కేవలం రూ.5 ఫ్లాట్ ఫీజు మాత్రమే విధిస్తారు. అలాగే మ్యూచువల్ ఫండ్స్, సెక్యూరిటీలకు సంబంధించిన చెల్లింపులు, స్టాక్ బ్రోకర్లు, డీలర్ల ద్వారా జరిగే లావాదేవీలకు 0.02 శాతం ఎండీఆర్ ఉంటుంది. వీటికి కూడా గరిష్ఠ పరిమితి రూ.300గానే ఉంటుంది.యూపీఐ లావాదేవీలపై కొత్తగా తీసుకువచ్చిన మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధానం వల్ల లావాదేవీల పరిమాణంపై పెద్దగా ప్రభావం పడకపోవచ్చని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) సీఈఓ దిలీప్ ఆస్బే అన్నారు. యూపీఐ లావాదేవీల మొత్తం విలువలో కేవలం 10 శాతం మాత్రమే ఎండీఆర్ ఛార్జీలు పడే అవకాశం ఉందన్నారు. ఈ కొత్త విధానం ద్వారా వచ్చే రాబడి, డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో మరింత పెట్టుబడికి తోడ్పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సాండ్‌బాక్స్‌లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాల వంటి సాంకేతికతలతో తిరిగి చెల్లింపుల వ్యవస్థలోనే పెట్టుబడులు వస్తాయని ఆయన పేర్కొన్నారు.

# మళ్లీ భగ్గుమన్న ముడి చమురు ధరలు

**బ్యారెల్ 110 డాలర్లకు బ్రెంట్ క్రూడ్!**

**మే తర్వాత తొలిసారిగా 110 డాలర్ల స్థాయి**

**ఒక్కరోజులో 3.56 శాతం పెరిగిన ధర**

**పశ్చిమాసియా ఉద్రిక్తతలతో సరఫరాపై ఆందోళనలు**

**రష్యా చమురు శుద్ధి కేంద్రంపై దాడితో సరఫరా ముప్పు**

**రష్యా డీజిల్ కొనుగోలు ఒప్పందాన్ని అడ్డుకునేందుకు అమెరికాలో బిల్లు**




అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మళ్లీ పెరిగాయి. సరఫరా సమస్యలు త్వరలో తీరుతాయన్న ఆశలు సన్నగిల్లడంతో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 110 డాలర్లకు చేరువైంది. మే నెల తర్వాత ఈ స్థాయిని తాకడం ఇదే తొలిసారి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు, రష్యా-ఉక్రెయిన్ మధ్య దాడులు చమురు సరఫరాపై ఆందోళనలను పెంచుతున్నాయి.బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 109.69 డాలర్లకు చేరింది. గత ముగింపుతో పోలిస్తే ఇది 3.56 శాతం అధికం. అంతర్జాతీయంగా సరఫరా పరిస్థితులు బలహీనంగా ఉండటంతో ధరలు మరింత పెరుగుతాయన్న అంచనాలతో ట్రేడర్లు కొనుగోళ్లపై ఆసక్తి చూపుతున్నారు.సౌదీ అరేబియాపై ఇరాన్ మద్దతున్న హౌతీ తిరుగుబాటుదారుల క్షిపణి, డ్రోన్ దాడులు కొనసాగుతున్నాయి. మరోవైపు రష్యా, ఉక్రెయిన్ పరస్పరం ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులు చేసుకుంటున్నాయి. రష్యాలోని ర్యాజాన్ చమురు శుద్ధి కర్మాగారంపై దాడి జరిగినట్లు వచ్చిన వార్తలతో అక్కడ కార్యకలాపాలు నిలిచిపోయినట్లు సమాచారం. ఈ పరిణామాలు చమురు సరఫరాపై ఒత్తిడిని పెంచుతున్నాయి.రష్యా నిల్వల నుంచి వందల మిలియన్ల బ్యారెళ్ల డీజిల్ కొనుగోలుకు ప్రతిపాదించిన ఒప్పందాన్ని అడ్డుకునేందుకు అమెరికా చట్టసభ సభ్యులు శుక్రవారం బిల్లును ప్రవేశపెట్టారు. ఈ ఒప్పందం రష్యా యుద్ధానికి ఆర్థికంగా తోడ్పడుతుందన్న ఆందోళనను వారు వ్యక్తం చేశారు. మరోవైపు, నవంబర్ 3 ఎన్నికల తర్వాత ఇరాన్‌పై ‘మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్’ వినియోగించే అవకాశాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తోసిపుచ్చలేదని న్యూస్‌మాక్స్ కథనం పేర్కొంది.2026 డిసెంబరులో బ్రెంట్ క్రూడ్ ధర 90 డాలర్లకు చేరవచ్చని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. గతంలో వేసిన 85 డాలర్ల అంచనాను పెంచింది. పశ్చిమాసియా యుద్ధం ప్రారంభమైన ఫిబ్రవరి చివర్లో బ్రెంట్ ధర సుమారు 70 డాలర్లుగా ఉంది. హర్మూజ్ జలసంధిలో రవాణాకు ఆటంకాలు ఏర్పడటంతో అది 125 డాలర్లకు పైగా ఎగసింది. ఆ తర్వాత తగ్గిన ధరలు ఇప్పుడు మళ్లీ 110 డాలర్ల స్థాయికి చేరువయ్యాయి.

# ఈ స్కూటర్లు భలే వెరైటీ.. భారత్‌లోకి ఇటలీ బ్రాండ్ ‘ఇటాల్‌జెట్’!

**భారత మార్కెట్లోకి ప్రవేశిస్తున్న ఇటాలియన్ ప్రీమియం స్కూటర్ల బ్రాండ్ ఇటాల్‌జెట్**

**కొల్హాపూర్‌కు చెందిన మోటోహాస్ ఇండియాతో భాగస్వామ్యం**

**విభిన్నమైన డిజైన్, అధిక పనితీరు కలిగిన డ్రాగ్‌స్టర్ సిరీస్‌కు ప్రసిద్ధి**



భారత ద్విచక్ర వాహన మార్కెట్లోకి మరో ప్రముఖ అంతర్జాతీయ బ్రాండ్ ప్రవేశిస్తోంది. ఇటలీకి చెందిన ప్రీమియం స్కూటర్ల తయారీ సంస్థ ఇటాల్‌జెట్ త్వరలో భారత్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించనుంది. ఇందుకుగానూ కొల్హాపూర్‌కు చెందిన మోటోహాస్ ఇండియా సంస్థతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్టు ప్రకటించింది. ఇప్పటికే మోటోహాస్ ఇండియా.. బ్రిక్స్టన్ మోటార్‌సైకిళ్లు, వీఎల్‌ఎఫ్ (వెలొసిఫెరో) స్కూటర్లను దేశంలో పంపిణీ చేస్తోంది. ఈ నేపథ్యంలో ఇటాల్‌జెట్ రాకతో ప్రీమియం స్కూటర్ల విభాగంలో పోటీ మరింత పెరగనుంది.ఇటలీలోని బోలోగ్నా కేంద్రంగా పనిచేసే ఇటాల్‌జెట్, తన అసాధారణమైన డిజైన్లు, అధిక పనితీరు గల స్కూటర్లకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందింది. ముఖ్యంగా ఈ సంస్థ అందిస్తున్న “డ్రాగ్‌స్టర్” (ణత్ముస్త్రరవతీ) సిరీస్ స్కూటర్లు తమ ర్యాడికల్ లుక్‌తో వాహన ప్రియులను ఆకర్షిస్తున్నాయి. భారత్‌లో ఏయే మోడళ్లను విడుదల చేయనున్నారు, వాటి ధరలు, లాంచ్ వివరాలను వచ్చే నెల మిలాన్‌లో జరిగే జు×జహీూ 2026 మోటార్ షోలో అధికారికంగా వెల్లడించనున్నారు.ఇటల్‌జెట్ లైనప్‌లో డ్రాగ్‌స్టర్ 125 నుంచి 700 సీసీ వరకు స్కూటర్లు ఉన్నాయి. వీటిలో అత్యంత శక్తివంతమైన డ్రాగ్‌స్టర్ 700 మోడల్, 698 లిక్విడ్-కూల్డ్ ట్విన్-సిలిండర్ ఇంజిన్‌తో వస్తుంది. ఇది 69 ష్ట్రజూ శక్తిని ఉత్పత్తి చేస్తుంది. దీనికి 6-స్పీడ్ మాన్యువల్ గేర్‌బాక్స్ జతచేయడం ఒక ప్రత్యేకత. అయితే, భారత మార్కెట్లోకి డ్రాగ్‌స్టర్ 125, డ్రాగ్‌స్టర్ 300 మోడళ్లను తీసుకొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ స్కూటర్లు అండర్‌బోన్ ఛాసిస్, ప్రత్యేకమైన ఫ్రంట్ సస్పెన్షన్, బ్రాండ్ పేటెంట్ పొందిన ఇండిపెండెంట్ స్టీరింగ్ సిస్టమ్ (×ూూ), బయటకు కనిపించే ట్రెల్లిస్ ఫ్రేమ్ వంటి విశిష్టమైన ఫీచర్లతో వస్తాయి. ఇటాల్‌జెట్ రాకతో భారత వినియోగదారులకు ప్రీమియం స్కూటర్ల విభాగంలో ఒక కొత్త, విభిన్నమైన ఎంపిక అందుబాటులోకి రానుంది.

# స్టాక్ మార్కెట్లకు ఐటీ బూస్ట్.. లాభాల్లో ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో సెషన్‌లోనూ లాభాల జోరు కొనసాగించాయి. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గడం, ముఖ్యంగా ఐటీ రంగ షేర్లలో బలమైన కొనుగోళు జరగడం సూచీల పెరుగుదలకు దోహదపడింది. శుక్రవారం ట్రేడింగ్ ముగిసే సమయానికి, బీఎస్ఈ సెన్సెక్స్ 413.70 పాయింట్లు (0.56%) లాభపడి 74,729.27 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 148.80 పాయింట్లు (0.65%) పెరిగి 23,146.15 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సమయంలో నిఫ్టీ 23,100 కీలక మార్క్‌ను దాటింది.ఈ ర్యాలీకి ప్రధానంగా ఐటీ షేర్లు నాయకత్వం వహించాయి. టెక్ మహీంద్రా, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (ుజూ), ఇన్ఫోసిస్ వంటి దిగ్గజ షేర్లు నిఫ్టీలో టాప్ గెయినర్లుగా నిలిచి మార్కెట్‌కు ఊతమిచ్చాయి. రంగాలవారీగా చూస్తే, నిఫ్టీ ఐటీ ఇండెక్స్ అత్యధికంగా లాభపడగా, నిఫ్టీ ఆయిల్ అండ్ గ్యాస్ సూచీ అమ్మకాల ఒత్తిడితో నష్టాలను చవిచూసింది.అయితే, ప్రధాన సూచీలు లాభపడినప్పటికీ బ్రాడర్ మార్కెట్‌లో మాత్రం మిశ్రమ ధోరణి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.11%, స్మాల్‌క్యాప్ 100 ఇండెక్స్ 0.01% మేర స్వల్పంగా నష్టపోయాయి. ఇది మార్కెట్ ర్యాలీ కొన్ని ఎంపిక చేసిన రంగాలకే పరిమితమైందని సూచిస్తోంది.మార్కెట్ విశ్లేషకుల ప్రకారం, తగ్గుతున్న ముడిచమురు ధరలు ద్రవ్యోల్బణంపై ఆందోళనలను తగ్గించాయి. ఇది పెట్టుబడిదారుల సెంటిమెంట్‌ను బలపరిచింది. టెక్నికల్‌గా, నిఫ్టీ 23,000 మార్క్ పైన నిలదొక్కుకోవడం సానుకూల సంకేతమని నిపుణులు చెబుతున్నారు. ఈ స్థాయి పైన కొనసాగితే, నిఫ్టీ 23,500-23,600 జోన్‌కు వెళ్లే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. తక్షణ మద్దతు 22,800 వద్ద, నిరోధం 23,200 వద్ద ఉన్నాయని తెలిపారు. మార్కెట్లలో రికవరీ నిలకడగా కొనసాగాలంటే కేవలం ఐటీ రంగమే కాకుండా, ఇతర రంగాల్లోనూ వృద్ధి అవసరమని అభిప్రాయపడుతున్నారు.

# విజయ్ దేవరకొండ బాక్సాఫీస్ పూనకం!




## 'రణబాలి' మూవీ రివ్యూ

చరిత్ర పుటల్లో మరుగునపడిపోయిన వీరుల కథలను వెండితెరపైకి తీసుకొచ్చి, వారి పోరాటాలను నేటి తరానికి పరిచయం చేయడం గొప్ప ప్రయత్నం. ముఖ్యంగా బ్రిటిష్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఆకలి బాధలు, కరువు కాటకాలు, దోపిడీ, అణచివేత వంటి అంశాలను భావోద్వేగాలతో మేళవించి చెప్పడం అంత సులభం కాదు. అలాంటి ఒక మరుగునపడిపోయిన వీరుడి జీవితాన్ని, పోరాటాన్ని తెరపై ఆవిష్కరించిన చిత్రమే 'రణబాలి'. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న జంటగా నటించిన ఈ చిత్రానికి 'టాక్సీవాలా' ఫేమ్ రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వం వహించారు. బలమైన చారిత్రక నేపథ్యం, మానవీయ భావోద్వేగాలు, తిరుగుబాటు స్ఫూర్తి కలగలిసిన ఈ సినిమా ప్రేక్షకులకు ఎలాంటి అనుభూతిని అందించింది? భారీ అంచనాలతో వచ్చిన ఈ సినిమా అంచనాలని అందుకుందా? రివ్యూలో చూద్దాం.

### కథ

బ్రిటిష్ పాలనలో మద్రాస్ ప్రాంతం తీవ్రమైన కరువును చూసిన కాలమది. రాయలసీమ ప్రాంతంలోని సింగనమల ప్రాంతానికి రక్షణగా ఉంటాడు భద్రమల్లన్న స్వామి. ఆ స్వామి ఆశీస్సులతో జన్మిస్తాడు రణబాలి (విజయ్ దేవరకొండ). తన పుట్టుకకు ఓ కారణం ఉంటుంది. తన ప్రజలను కరువు రాక్షసుడి నుంచి కాపాడటం తన కర్తవ్యం. బ్రిటిష్ జనరల్ ఆర్నాల్డ్ వోస్లూ రూపంలో వస్తాడు ఆ కరువు రాక్షసుడు. దేశంలో లేని కరువును సృష్టిస్తాడు. అన్నపూర్ణ అయిన ఈ దేశాన్ని ఆకలి చావులతో అలమటించేలా చేసి, ఇక్కడ పండిన ధాన్యపు రాశులను ఇంగ్లాండ్‌కు రవాణా చేసే పన్నాగం పన్నుతాడు. ఆ బ్రిటిష్ ఆకృత్యాల నుంచి రణబాలి తన ప్రజలను ఎలా రక్షించుకున్నాడు? ప్రజల ఆకలి తీర్చడానికి ఎలాంటి పోరాటం చేశాడనేది మిగతా కథ.

### విశ్లేషణ

చరిత్రలో మరుగునపడిపోయిన ఓ వీరుడి కథ ఇది. ఒక వ్యక్తి పోరాటం వెనుక ఉన్న ప్రజల బాధలను, ఆ కాలపు సామాజిక పరిస్థితులను ఆవిష్కరించడంతో పాటు, కథలో భాగంగా భద్రమల్లన్న జానపద గాథను దర్శకుడు మేళవించిన తీరు ఆద్యంతం ఆకట్టుకునేలా ఉంటుంది. 'రణబాలి'లో ప్రధానంగా ఆకట్టుకునేది కథాంశం. దాని వెనుక ఉన్న మానవీయ కోణం. బ్రిటిష్ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న దారుణమైన పరిస్థితులను దర్శకుడు కొన్ని సన్నివేశాల్లో హృదయానికి హత్తుకునేలా చూపించారు. కరువు కారణంగా ఆకలితో అలమటించే ప్రజలు, తమ కుటుంబాలను కాపాడుకోవడానికి వారు పడే తపన, జీవనం కోసం చేసే పోరాటం ప్రేక్షకులను భావోద్వేగానికి గురిచేస్తాయి. తెరపై కనిపించే సన్నివేశాలు, ప్రజల కన్నీళ్లు, వారి దుర్భర జీవితాలను ప్రతిబింబించే సన్నివేశాలు కథకు వాస్తవికతను తీసుకొస్తాయి. చరిత్రలోని ఒక చీకటి అధ్యాయాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ప్రయత్నం ఈ చిత్రానికి ప్రత్యేకతను తీసుకొస్తుంది. రణబాలి పుట్టుక, భద్రమల్లన్న నేపథ్యం, ఊర్లో జాతర, అక్కడ రణబాలిపై జరిగిన దాడి, తొలి యాక్షన్ ఘట్టం.. ఇవన్నీ ప్రేక్షకుడిని కథలో లీనం చేస్తాయి. జయమ్మ పాత్రలో రష్మిక పరిచయం, పెళ్లి తర్వాత వచ్చే సన్నివేశాలు హత్తుకునేలా ఉంటాయి. ఇంటర్వెల్ సీక్వెన్స్ సినిమాకు మేజర్ హైలైట్‌గా నిలుస్తుంది. ఇంటర్వెల్ తర్వాత కూడా కథ మరింత తీవ్రతతో సాగుతుంది. బ్రిటిష్ వాళ్లు స్వాధీనం చేసుకున్న ఆహారాన్ని రణబాలి తిరిగి తీసుకొచ్చి ప్రజలకు అందించే ఎపిసోడ్‌లో అతని పోరాట స్ఫూర్తి మరో స్థాయిలో నిలుస్తుంది. ప్రీ క్లైమాక్స్‌లో వచ్చే ఎమోషనల్ సీన్స్ కదిలిస్తాయి. ఈ సన్నివేశాలు కథలోని మానవీయ భావోద్వేగాలను మరింత అందంగా ఆవిష్కరిస్తాయి. ఇక చివర్లో భద్రమల్లన్న స్వామి పాత్రను ఉపయోగించుకున్న తీరు థియేటర్లలో పూనకం తెప్పిస్తుంది.

### నటీనటుల నటన

రణబాలి పాత్ర విజయ్ దేవరకొండ కెరీర్‌లో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. నటుడిగా తనను మరో స్థాయిలో నిలబెట్టిన ప్రదర్శన కనబరిచారు. పాత్రలోని తీవ్రత, ఆవేశం, పోరాట స్ఫూర్తిని తెరపై అద్భుతంగా ఆవిష్కరించారు. యాక్షన్ సన్నివేశాలతో పాటు భావోద్వేగ సందర్భాల్లోనూ పాత్రకు పూర్తి న్యాయం చేశారు. రష్మిక జయమ్మ పాత్రలో సహజంగా కనిపిస్తూ మెప్పించారు. విజయ్ దేవరకొండతో ఆమెకు సంబంధించిన సన్నివేశాలు అందంగా, హత్తుకునే భావోద్వేగాలతో సాగుతాయి. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ సినిమాకు మంచి ఆకర్షణగా నిలుస్తుంది. ఈశ్వరి రావు పాత్ర కథకు మరింత బలాన్ని తెచ్చింది. బ్రిటిష్ జనరల్ ఆర్నాల్డ్ వోస్లూ పాత్రలో కావాల్సిన క్రూరత్వం కనిపించింది. కథలోని సామాజిక, చారిత్రక నేపథ్యానికి అనుగుణంగా మిగతా పాత్రలు కూడా తమ వంతు సహకారం అందించాయి.

### టెక్నికల్ విభాగం

చరిత్రలో మరుగునపడిపోయిన ఒక వీరుడి కథను ఎంచుకోవడం, దాని వెనుక ఉన్న సామాజిక పరిస్థితులను తెరపైకి తీసుకురావడంలో రాహుల్ సాంకృత్యన్ అద్భుతమైన పనితీరు కనబరిచారు. ప్రజల బాధలు, తిరుగుబాటు స్ఫూర్తి, జానపద గాథ వంటి భిన్నమైన అంశాలను ఒకే కథలో చక్కగా మేళవించారు. కొన్ని భావోద్వేగ సన్నివేశాలను హృద్యంగా తెరకెక్కించడం ఆయన దర్శకత్వ ప్రతిభకు నిదర్శనం. బ్రిటిష్ కాలం నాటి పరిస్థితులను సంభాషణలు, సంఘటనల ద్వారా వాస్తవానికి దగ్గరగా తీయడం అభినందనీయం. చారిత్రక నేపథ్యానికి తగిన నిర్మాణ విలువలతో సినిమాను గ్రాండ్‌గా నిర్మించారు. కెమెరా వర్క్ కూడా టాప్ క్వాలిటీతో ఉంది. ఎడిటింగ్ ఇంకాస్త పదునుగా ఉండొచ్చు. అలాగే, అజయ్--అతుల్ కొన్ని చోట్ల మరింత బలంగా నేపథ్య సంగీతాన్ని ఇచ్చే అవకాశాన్ని చేజార్చుకున్నారనిపించింది.

**ప్లస్ పాయింట్స్**

- బలమైన చారిత్రక కథాంశం
- విజయ్ దేవరకొండ పవర్‌ఫుల్ నటన
- విజయ్ దేవరకొండ--రష్మిక మందన్న సన్నివేశాలు
- ఇంటర్వెల్ సీక్వెన్స్, క్లైమాక్స్
- భావోద్వేగ ఘట్టాలు
- భద్రమల్లన్న జానపద గాథ

**మైనస్ పాయింట్స్**

- అక్కడక్కడా నెమ్మదైన కథనం
- నేపథ్య సంగీతం

ఫైనల్‌గా: చరిత్రలో జరిగిన సంఘటనలను కమర్షియల్ హిస్టారికల్ ఫిక్షన్‌గా మలిచిన తీరు ఆద్యంతం ప్రేక్షకుడిని కట్టిపడేస్తుంది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న, రాహుల్ సాంకృత్యన్ కెరీర్లలో ఈ చిత్రం గుర్తుండిపోయే స్థానాన్ని సంపాదించుకుంటుంది. బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించే అవకాశం పుష్కలంగా ఉంది.

**రేటింగ్: 3.5/ 5**

# రా అండ్ రస్టిక్ యాక్షన్ లవ్ స్టోరీతో రానున్న 'డానీ'.. నవంబర్ 13న గ్రాండ్ రిలీజ్!




టాలీవుడ్‌లో వైవిధ్యమైన కథాంశాలతో ప్రేక్షకులను అలరిస్తున్న యువ హీరో ఆశిష్ గాంధీ, టాలెంటెడ్ డైరెక్టర్ కళ్యాణ్‌జీ గోగణ కాంబినేషన్‌లో వస్తోన్న మోస్ట్ అంటెసిపేటెడ్ మూవీ 'డానీ'. గతంలో వీరిద్దరి కలయికలో వచ్చిన 'నాటకం' సినిమా ఎలాంటి సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇప్పుడు అదే జోరుతో అంతకుమించిన ఇంటెన్సివ్ కంటెంట్‌తో ఈ కొత్త సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. రిజ్వాన్ ఎంటర్టైన్మెంట్, కళ్యాణ్‌జీ కంటెంట్ పిక్చర్స్ పతాకాలపై ప్రముఖ నిర్మాత రిజ్వాన్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రొమాంటిక్, క్రైమ్, రా అండ్ రస్టిక్ జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంపై ట్రేడ్ సర్కిల్స్‌లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా ఫస్ట్ స్ట్రైక్ ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను సొంతం చేసుకుంది. సినిమాలోని బోల్డ్ కంటెంట్, రా అండ్ రస్టిక్ మేకింగ్ స్టైల్ యూత్‌ను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సాధారణ ప్రేమ కథలకు భిన్నంగా, మనిషి జీవితంలో ఉండే అలవాట్లకు, అతను మనసారా కోరుకునే ప్రేమకు మధ్య జరిగే భావోద్వేగ సంఘర్షణే ఈ చిత్రానికి ప్రధాన హైలైట్ కానుంది. ఓ వ్యక్తి తన జీవితంలో అలవాటు చేసుకున్న పద్ధతులు అతని గమ్యభావితాన్ని ఎలా మార్చాయి? ఆ వ్యక్తి నిజమైన ప్రేమలో పడిన తర్వాత తన జీవితంలో ఎలాంటి పెనుమార్పులు వచ్చాయి? ఈ రెండు విభిన్నమైన ధోరణుల మధ్య నలిగిపోయే పాత్రల ప్రయాణం ఎలా సాగిందనే ఆసక్తికరమైన అంశాలతో ఈ సినిమాను అత్యంత సహజంగా తెరకెక్కించారు. ఈ చిత్రంలో ఆశిష్ గాంధీ సరసన సేజల్ గుప్తా హీరోయిన్‌గా నటిస్తుండగా, సోనాల్ సింగ్, అజర్ ఖాన్ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. మేకర్స్ తాజాగా విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీని మరింత పెంచేసింది. హీరో హీరోయిన్ల డిఫరెంట్ లుక్స్, పోస్టర్ డిజైన్ తీరు సినిమా నేపథ్యాన్ని కళ్లకు కట్టినట్లు చూపుతున్నాయి. ఈ చిత్రానికి టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ సాయి కార్తీక్ అందిస్తున్న బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ సినిమాకే ప్రధాన ఆకర్షణగా నిలవనుందని యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ఏకే ఆనంద్ సినిమాటోగ్రఫీ, మణికాంత్ ఎడిటింగ్ బాధ్యతలు అద్భుతంగా నిర్వర్తించారు. కొల్లి గోపాల కృష్ణ సమర్పణలో వస్తోన్న ఈ చిత్రానికి ఖుషి, సుధాకర్ గోద సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. భార్గవ్ తోట ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, రామ్ సుంకర మరియు కళ్యాణ్‌జీ గోగణ యాక్షన్ కొరియోగ్రఫీ అందించగా, సాయిరామ్ జల్లా కో-డైరెక్టర్‌గా సేవలందించారు. రిథమ్ స్టూడియోస్ సౌండ్ డిజైన్ చేయగా, కోటి వర్క్స్ పబ్లిసిటీ డిజైన్స్ అందించారు. సాయి సతీష్ పీఆర్వోగా వ్యవహరిస్తున్నారు. అన్ని హంగులు పూర్తి చేసుకున్న ఈ రా అండ్ రస్టిక్ రొమాంటిక్ క్రైమ్ డ్రామా 'డానీ' సినిమాను ప్రపంచవ్యాప్తంగా నవంబర్ 13న ఘనంగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



# 'కుంభ'లోని శక్తిని ఇప్పుడే తట్టిలేపాలని అనుకోవడం లేదు.. పృథ్వీరాజ్ బర్త్‌డేపై రాజమౌళి ట్వీట్

టాలీవుడ్ అగ్ర దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి తెరకెక్కిస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ పాన్ వరల్డ్ మూవీ 'వారణాసి' సూపర్‌స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఒక శక్తివంతమైన పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. కాగా, తాజాగా పృథ్వీరాజ్ సుకుమారన్ పుట్టినరోజు సందర్భంగా రాజమౌళి ఆయనకు సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పృథ్వీరాజ్ బర్త్‌డే సందర్భంగా రాజమౌళి చేసిన ట్వీట్ ప్రస్తుతం సినీ వర్గాల్లో, అభిమానులలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. "హ్యాపీ బర్త్‌డే పృథ్వీ. ఈరోజు నీలోని 'కుంభ'ను తట్టిలేపాలని నేను అనుకోవడం లేదు. ప్రపంచంపై తనదైన ముద్ర వేయడానికి తలరాతతో ముడిపడి ఉన్న కుంభ అతడు" అంటూ రాజమౌళి రాసుకొచ్చారు. 'కుంభ' అనేది 'వారణాసి' చిత్రంలో పృథ్వీరాజ్ పోషిస్తున్న పాత్ర పేరు కావడం విశేషం. ఈ చిత్రంలో మహేష్ బాబు సరసన ప్రియాంక చోప్రా జోనాస్ నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ రోల్ సినిమాకే హైలైట్‌గా నిలవనుందని సమాచారం.

# విజువల్ వండర్‌గా 'రామాయణం' కొత్త ట్రైలర్.. శ్రీరాముడిగా రణ్‌బీర్, రావణాసురుడిగా యశ్ అదుర్స్!



ఇండియన్ సినిమా చరిత్రలో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న మైథలాజికల్ ప్రాజెక్ట్ 'రామాయణం: రైజ్ ఆఫ్ ఎ లెజెండ్' నుంచి మేకర్స్ కొత్త ట్రైలర్‌ను విడుదల చేశారు. హిందీతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఒకేసారి ఈ సరికొత్త ట్రైలర్‌ను ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చారు. 'దంగల్' వంటి ఇండస్ట్రీ హిట్ సినిమాలను అందించిన ప్రముఖ దర్శకుడు నితేష్ తివారీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా విడుదలైన ఈ రెండో ట్రైలర్ సినిమాపై అంచనాలను నెక్స్ట్ లెవెల్‌కి తీసుకెళ్లింది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరో రణ్‌బీర్ కపూర్ శ్రీరాముడిగా కనిపించనుండగా, టాలీవుడ్ సెన్సేషన్ సాయి పల్లవి సీతాదేవి పాత్రలో అమాయకత్వంతో మెప్పించనున్నారు. ఇక రాకింగ్ స్టార్ యశ్ పవర్‌ఫుల్ రావణాసురుడి పాత్రలో భీకరంగా కనిపిస్తున్నాడు. ఇక ఈ చిత్రం మొదటి భాగం నవంబర్ 5, 2026న ప్రపంచవ్యాప్తంగా అట్టహాసంగా థియేటర్లలో విడుదల కానుంది. ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ విడుదలవుతున్న ఈ చిత్రం ఇండియన్ సినిమా స్థాయిని గ్లోబల్ స్థాయిలో నిలబెడుతుందని తాజా ట్రైలర్ స్పష్టం చేస్తోంది.

# వెంకీ, త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం' మరోసారి వాయిదా.?



టాలీవుడ్ ప్రేక్షకులతో పాటు విక్టరీ వెంకటేశ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న క్రేజీ కాంబినేషన్ సినిమా మరోసారి వాయిదా పడిన సంగతి తెలిసిందే. విక్టరీ వెంకటేశ్ కథానాయకుడిగా, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఆదర్శ కుటుంబం' (హౌస్ నంబర్ 47). ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే, గతంలో పలుమార్లు విడుదల తేదీ మారిన ఈ చిత్రం, తాజాగా అక్టోబర్ 9న థియేటర్లలోకి రావాల్సి ఉండగా.. మరోసారి వాయిదా పడటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. సినిమా చివరి దశలో సాంకేతిక పనులు అనుకున్న సమయానికి పూర్తికాకపోవడంతోనే విడుదలను వాయిదా వేయాల్సి వచ్చిందని నిర్మాత నాగవంశీ వెల్లడించారు.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040